## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 96 ఆదివారం, నవంబర్ 3, 2024 ఎడిటర్: వేణుగోపాల్‌రెడ్డి పేజీలు : 8 వెల: రూ.2


# ఫోర్త్‌సిటీకి మెట్రో

రూ.8,000 కోట్లతో 40 కిలోమీటర్ల నిర్మాణం

రెండోదశ మెట్రోకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం

రూ. 24,269 కోట్లతో పరిపాలన అనుమతులు

ఐదు కారిడార్లు.. 76.4 కిలోమీటర్లు

ఆరో కారిడార్‌గా ఫోర్త్‌సిటీకి మెట్రో కనెక్టివిటీ

మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.32,237 కోట్లు

కేంద్రంతో కలిసి జాయింట్ వెంచర్ ప్రాజెక్టు



హైదరాబాద్: హైదరాబాద్ మెట్రోరైలు రెండోదశ పనులకు ప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలిపింది. రెండోదశ ప్రాజెక్టులో భాగంగా రూ.24,269 కోట్ల అంచనా వ్యయంతో 76.4 కిలోమీటర్ల మేర ఐదు కారిడార్లను నిర్మించనున్నారు. పార్ట్-బీలో శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఫోర్త్ సిటీ (స్కిల్స్ యూనివర్సిటీ)వరకు ఆరో కారిడార్‌ను నిర్మించనున్నారు. దీనికి రూ.8 వేల కోట్ల వరకు ఖర్చు అవుతుందని ప్రాథమికంగా అంచనా వేశారు. దీనికి సంబంధించిన అలైన్‌మెంట్, నిర్మాణ వ్యయం ఇతర అంశాలపై సర్వే జరుగుతోంది. ఈ మేరకు పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రెండోదశ మెట్రో ప్రాజెక్టును దేశంలోని ఇతర నగరాల తరహాలో కేంద్ర ప్రభుత్వంతో కలిసి 50:50 జాయింట్ వెంచర్ (జేవీ)గా నిర్మించాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రస్తుతం నడుస్తున్న 69 కిలోమీటర్ల

(మిగతా 2వ పేజీలో)



# పక్షం రోజుల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

**5న లేదా 6న ప్రక్రియ**

**ప్రారంభిస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**రాజకీయ జోక్యం లేకుండా యాప్ ద్వారా ఎంపిక**

**ఇంటి పునాదుల నుంచి**

**పూర్తయ్యేదాకా దశలవారీగా సొమ్ము విడుదల**

**అవసరమైతే కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫొటోలు పెడతామని వెల్లడి**

**ఈ టర్మ్ అంతా రేవంత్‌రెడ్డే సీఎంగా ఉంటారని వ్యాఖ్య**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకానికి లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమాన్ని ఈ నెల ఐదు, ఆరు తేదీల్లో ప్రారంభించి పక్షం రోజుల్లో పూర్తి చేస్తామని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రత్యేక యాప్ ద్వారా జరుగుతుందని, ఎంపికలో రాజకీయ జోక్యం ఏమాత్రం ఉండదని చెప్పారు. నిరుపేదలకు సొంతింటి వసతి కల్పించడం లక్ష్యంగా ముందుకుసాగుతున్నామని పేర్కొన్నారు. శనివారం సాయంత్రం సచివాలయంలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే.. "ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరిటే మంజూరు చేస్తాం. 400 చదరపు అడుగుల విస్తీర్ణానికి తగ్గకుండా ఇళ్లను

(మిగతా 2వ పేజీలో)

# జగన్.. 'ఆంధ్రా ఎస్కోబార్'

వైట్‌హౌస్‌లోనూ ఇలాంటి కారిడార్ ఉండదు

జగన్ మనసు అర్థం కావడం లేదు

ఎప్పటికీ తానే రాజు.. చక్రవర్తి అనుకున్నారా?

దొంగలకు ఇంత ఇన్నోవేషన్ ఎక్కడిది?

నిబంధనల బేఖాతరు.. పర్యావరణ విధ్వంసం

ప్యాలెసను వీడియో తీసి ప్రజల్లో చర్చకు పెడతాం

ప్యాలెస్ సందర్శనకు ప్రజలకూ అవకాశం ఇస్తాం

వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతే భవనాన్ని

దేనికి వాడుకోవాలో నిర్ణయిస్తాం: సీఎం

అధికారులు, మీడియాతో కలిసి ప్యాలెస్ సందర్శన

రాజరికాన్ని తలపిస్తుండడాన్ని చూసి విస్మయం



విశాఖపట్నం, నవంబరు 2 : విశాఖలో రుషికొండ ప్యాలెసను చూస్తుంటే ప్రజాస్వామ్య దేశంలో నిబంధనలను ఇంతగా ఉల్లంఘించగలరా అని ఆశ్చర్యం, ఉద్వేగం కలుగుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అధికారం అడ్డం పెట్టుకుని చేసిన విధ్వంసం, బరితెగింపుపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తంచేశారు. శనివారం ఆయన రుషికొండపై ప్యాలెసను సందర్శించారు. నాలుగు బ్లాక్‌లను నిశితంగా పరిశీలించారు. ప్యాలెస్ బ్లూప్రింట్‌తోపాటు వైశాల్యం, ఒక్కో బ్లాక్‌లో నిర్మాణాల ప్రత్యేకతలు, ఇంటీరియర్, ఫ్లోరింగ్, సీలింగ్ ఫ్యాన్లు, బాత్‌టబ్‌లు, ఇతర సౌకర్యాల గురించి ఏపీఐఐసీ వైస్ చైర్మన్ అభిషిత్ కిషోర్, పర్యాటక శాఖ కార్యదర్శి వినయ్‌చంద్.... చంద్రబాబుకు వివరించారు. విజయనగర బ్లాక్‌లోని

(మిగతా 2వ పేజీలో)



# 5న రాష్ట్రానికి రాహుల్

కుల గణనపై సమావేశానికి హాజరు

ఖర్గే కూడా పాల్గొనే అవకాశం

6 లేదా 7న అఖిలపక్ష సమావేశం

హైదరాబాద్, నవంబరు 2 : ఏఐసీసీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఈనెల 5న రాష్ట్రానికి రానున్నారని, బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో కుల గణనపై మేధావులు, పౌర హక్కు లు, విద్యార్థి, కుల సంఘాల నేతలతో జరిగే సమావేశంలో పాల్గొననున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు. తాను, సీఎం రేవంత్ రెడ్డి చేసిన విజ్ఞప్తి మేరకే ఆయన వస్తున్నారన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేనూ ఆహ్వానించామని, సమయం దొరికితే సమావేశంలో ఆయన కూడా పాల్గొనే ఆస్కారం ఉందని తెలిపారు. ఆ సమావేశంలో కుల గణనకు సంబంధించి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని

(మిగతా 2వ పేజీలో)

# మోదీజీ.. మీవన్నీ అపోహలు, అవాస్తవాలే

**ఎవరూ చేయనట్లు రైతుల్ని రుణ విముక్తుల్ని చేశాం**

**25 రోజుల్లోనే రూ.18 వేల కోట్లు జమ చేశాం**

**22,22,365 మంది రైతులకు ఇప్పుడు రుణాల్లేవ్**

**అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే**

**రూ.10 లక్షల వైద్యం.. మహిళలకు ఉచిత బస్సు**

**ఉచిత విద్యుత్తు, గ్యాస్ సిలిండర్లతో వారు హ్యాపీ**

**11 నెలల్లోనే 50 వేలకుపైగా ఉద్యోగాల భర్తీ**

**మెస్, కాస్మెటిక్ చార్జీలను 40% పైగా పెంచాం**

**మా హయాంలో ఇంచు చెరువు కూడా కబ్జా కాలే**

**ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్**

హైదరాబాద్, నవంబరు 2 : "అధికారంలోకి వచ్చి ఏడాది కూడా కాకుండానే దేశంలో ఇప్పటి వరకూ ఎవరూ చేయని విధంగా రుణ మాఫీ ప్రక్రియను రాష్ట్ర స్థాయిలో అమలు చేశాం. రైతును రాజును చేశాం. రాష్ట్రంలో 22,22,365 మంది రైతులు ఇప్పుడు రుణ విముక్తులయ్యారు. రూ.2 లక్షల వరకూ వారి పేరిట ఉన్న అన్ని రుణాలనూ మాఫీ చేశాం. కేవలం 25 రోజుల్లోనే రైతుల ఖాతాల్లోకి రూ.18 వేల కోట్లకుపైగా జమ చేశాం" అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. తెలంగాణ, తన



సర్కారుకు సంబంధించి ఆయన అపోహలు, అవాస్తవాలతో ప్రకటన చేశారని తప్పుబట్టారు. గత డిసెంబరు 7న కాంగ్రెస్ అధికారం చేపట్టగానే, పదేళ్ల బీఆర్‌ఎస్ చీకటి పాలన నుంచి విముక్తి కలిగిందని రాష్ట్ర ప్రజల్లో ఆనందోత్సాహాలు వెల్లి విరిశాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ హయాంలో నెలకొన్న నిరాశా నిస్పృహలు, చీకటిని తమ 11 నెలల పాలనలో పారదోలామని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉదయించే సూర్యుడిలా తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తోందని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ మేరకు ప్రధానికి రేవంత్ ట్వీట్ చేశారు. ఆ వివరాలు.. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కేవలం రెండు రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్యం అనే రెండు హామీలను అమలు చేశాం. గత 11 నెలలుగా ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా మహిళలు బస్సుల్లో ప్రయాణించారు. ఫలితంగా, వారికి రూ.3,433.36 కోట్లు ఆదా అయ్యాయి. మహిళలకు ఉచిత విద్యుత్తు అందుతోంది. 200 యూనిట్ల వరకూ ఇళ్లకు ఎటువంటి చార్జీలు

(మిగతా 2వ పేజీలో)



# చొరబాటుదార్లను తరిమికొట్టాలి

**అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ వ్యాఖ్యలు**

రాంచీ: అస్సాం ముఖ్యమంత్రి హిమంతబిశ్వ శర్మ వివాదాస్పద మరోసారి వ్యాఖ్యలు చేశారు. జార?ండ్ నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని అన్నారు. లేకపోతే రాష్ట్రంలో హిందువుల జనాభా మరో 20 ఏళ్లలో సగానికి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. జార?ండ్‌లో జేఎంఎం కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం చొరబాట్లను ప్రోత్సహిస్తోందని మండిపడ్డారు. సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి హిందువులంతా ఐక్యంగా ఉండాలని కోరారు. శనివారం పాలాములో బీజేపీ ఎన్నికల ప్రచార సభలో హిమంతబిశ్వ శర్మ ప్రసంగించారు. ఆయన జార?ండ్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ సహ%-%ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. చొరబాటుదార్లను బయటకు వెళ్లగొట్టడానికి, హిందువులను కాపాడడానికి ఈ ఎన్నికలు జరుగుతున్నాయని చెప్పారు. జార?ండ్‌లో పలు ప్రాంతాల్లో హిందువుల జనాభా ఇప్పటికే భారీగా తగ్గిపోయిందని గుర్తుచేశారు.

# ఫోర్త్‌సిటీకి మెట్రో

తొలిదశ మెట్రోరైలు ప్రపంచంలోనే పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) విధానంలో నిర్మించిన అతిపెద్ద ప్రాజెక్టు. ఐదు కారిడార్లలో 76.4 కిలోమీటర్ల రెండోదశ మెట్రోరైలు ప్రాజెక్టు నిర్మాణానికి అంచనా వేసిన రూ.24,269 కోట్లలో తెలంగాణ ప్రభుత్వం వాటా రూ. 7,313 కోట్లు (30 శాతం) కాగా, కేంద్ర ప్రభుత్వం వాటా రూ.4,230 కోట్లు (18 శాతం), జపాన్ ఇంటర్నేషన్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా), ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎన్‌డీబీ) మొదలైన ఆర్థిక సంస్థల వాటా రూ.11,693 కోట్లు (48 శాతం), మరో 4 శాతం అంటే రూ.1,033 కోట్లను పీపీపీ విధానం ద్వారా సమీకరిస్తారు.

### ఫోర్త్‌సిటీ మెట్రో కనెక్టివిటీకి రూ.8 వేల కోట్లు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించిన ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీ లైన్ కోసం అనేక ఆకర్షణీయ ఫీచర్లతో వినూత్న రీతిలో డీపీఆర్ తయారు చేస్తున్నట్లు పురపాలక శాఖ తెలిపింది. ఈ కొత్త లైన్ డీపీఆర్ మినహా మిగిలిన ఐదు కారిడార్లకు సంబంధించిన డీపీఆర్‌ను త్వరలోనే కేంద్ర ప్రభుత్వానికి పంపుతామని అధికారులు తెలిపారు. ఫోర్త్ సిటీ మెట్రో కనెక్టివిటీకి సుమారు రూ.8,000 కోట్లు అవసరమవుతాయని ప్రభుత్వం అంచనా వేసింది. దీంతో మొత్తం రెండో దశ ప్రాజెక్ట్ కు అయ్యే వ్యయం దాదాపు రూ.32,237 కోట్లు (రూ.24,237 కోట్లు ం రూ. 8,000 కోట్లు)గా అవుతుంది.

### కొత్త హైకోర్టును కలుపుతూ..

మెట్రో రైల్ రెండో దశ డీపీఆర్‌ల రూపకల్పనపై సీఎం రేవంత్ రెడ్డి కొద్ది రోజుల క్రితం పురపాలక శాఖ సీనియర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్‌ఏఎంఎల్) ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మెట్రో రెండో దశ కారిడార్‌ల అలైన్‌మెంట్, స్టేషన్లు, ఇతర ముఖ్యమైన ఫీచర్లు తదితర అంశాల గురించి ప్రెజెంటేషన్ ఇచ్చారు. హెచ్‌ఎండీఏ కోసం సిద్ధం చేస్తున్న సమగ్ర మొబిలిటీ ప్లాన్ (సీఎంపీ) ట్రాఫిక్ అధ్యయన నివేదిక తరువాత డీపీఆర్‌లకు తుదిరూపం ఇచ్చారు. మెట్రో మార్గాల్లో ట్రాఫిక్ అంచనాలను సీఎంపీతో క్రాస్%-%చెక్ చేయాల్సి ఉంటుంది. కేంద్రానికి డీపీఆర్‌లను సమర్పించడానికి ఈ అధ్యయనం తప్పనిసరి. దీంతో మెట్రో అలైన్‌మెంట్‌లు, స్టేషన్లు ఇతర అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే చేసి, నివేదిక సిద్ధం చేసి ప్రభుత్వానికి అందజేశారు. ఆ డీపీఆర్‌లకు సీఎం ఆమోదం తెలిపారు. కాగా గతంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశంలో నిర్ణయించిన ప్రకారం ఎయిర్‌పోర్ట్ మెట్రో అలైన్‌మెంట్ ను ఇప్పుడు ఆరామ్‌ఘర్, 44వ నెంబర్ జాతీయ రహదారి (బెంగళూరు హైవే)లోని కొత్త హైకోర్టు ప్రాంతం మీదుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకునేలా ఖరారు చేశారు.

### ఐదు కారిడార్‌ల అలైన్‌మెంట్‌లు ఇలా..

కారిడార్ -4 (ఎయిర్‌పోర్ట్ మెట్రో కారిడార్): నాగోల్ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు దాదాపు 36.6 కి.మీ. ఎల్‌బీ నగర్, కర్మన్‌ఘాట్, ఒవైసీ హాస్పిటల్, డీఆర్‌డీఓ, చాంద్రాయణగుట్ట, మైలార్‌దేవ్‌పల్లి, ఆరామ్‌ఘర్, న్యూ హైకోర్టు, శంషాబాద్ జంక్షన్ ద్వారా జాతీయ రహదారి మీదుగా ఈ మార్గం ఉంటుంది. ఇది నాగోల్, ఎల్‌బి నగర్, చంద్రాయన్ గుట్ట వద్ద ఉన్న అన్ని మెట్రోలైన్‌లకు అనుసంధానం చేయబడుతుంది. 36.6 కి.మీ పొడవులో



35 కి.మీ పిల్లర్ల మీద (ఎలివేటెడ్ ), 1.6 కి.మీ మార్గం భూగర్భంలో వెళ్తుంది. విమానాశ్రయం వద్ద భూగర్భ స్టేషన్ ఉంటుంది. ఈ మార్గంలో మొత్తం 24 స్టేషన్లు ఉంటాయి

కారిడార్ 5: రాయదుర్గ్ మెట్రో స్టేషన్ నుంచి కోకాపేట నియోపోలిస్ వరకు వరకు ఈ మార్గం ఉంటుంది. బయోడైవర్సిటీ జంక్షన్, ఖాజాగూడ రోడ్, నానక్ రామ్ గూడ జంక్షన్, విప్రో సర్కిల్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట నియోపోలిస్ వరకు నిర్మిస్తారు. ఇది మొత్తం పిల్లర్లపైనే ఉండే ఎలివేటెడ్ కారిడార్. ఇందులో 8 స్టేషన్లు ఉంటాయి.

కారిడార్ 6 (ఓల్డ్ సిటీ మెట్రో): ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణ గుట్ట వరకు ఇది ఉంటుంది. ప్రస్తుతం జేబీఎస్ నుంచి ఎంజీబీఎస్ వరకు ఉన్న గ్రీన్ లైన్ పొడిగింపుగా 7.5 కి.మీ మేర నిర్మించబడుతుంది. ఓల్డ్ సిటీలోని మండి రోడ్, దారుల్‌షిఫా జంక్షన్, శాలిబండ జంక్షన్, ఫలక్‌నుమా మీదుగా ప్రయాణిస్తుంది. ఈ కారిడార్ సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్ నుంచి 500 మీటర్ల దూరం నుంచి వెళ్తున్నప్పటికీ చారిత్రక ప్రాముఖ్యత కారణంగా ఆ పేర్లనే స్టేషన్లకు పెట్టాలని నిర్ణయించారు.

ఈ రూట్‌లో ఉన్న రోడ్లను విస్తరిస్తారు. రోడ్డు విస్తరణ, మెట్రో అలైన్‌మెంట్‌లో దాదాపు 1100 ఆస్తులు ప్రభావితమవుతాయి. ప్రభావితమైన 400 ఆస్తులకు ఇప్పటికే నోటిఫికేషన్‌లు జారీ చేశారు. ఈ మార్గంలో దాదాపు 103 మతపరమైన, వారసత్వ, ఇతర సున్నితమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటన్నింటికీ తగిన ఇంజినీరింగ్ పరిష్కారాలు చూపుతారు. మెట్రో పిల్లర్ స్థానాల సర్దుబాటు ద్వారా ఆ నిర్మాణాలకు నష్టం కలుగకుండా చూస్తామని అధికారులు తెలిపారు. ఈ కారిడార్ దాదాపు 6 స్టేషన్లతో పూర్తి ఎలివేటెడ్ మెట్రో.

కారిడార్ 7: ముంబై హైవేపై రెడ్ లైన్ పొడిగింపుగా నిర్మించబడుతోంది. ప్రస్తుతం ఉన్న మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి పటాన్‌చెరు వరకున్న 13.4 కి.మీ ఈ మెట్రోలైన్ ఆల్విన్ క్రాస్ రోడ్, మదీనాగూడ, చందానగర్, బీహెచ్‌ఈఎల్, ఇక్రిసాట్ మీదుగా వెళ్తుంది. ఇది దాదాపు 10 స్టేషన్లతో ఉండే పూర్తి ఎలివేటెడ్ కారిడార్.

కారిడార్ 8: విజయవాడ హైవేపై ఎల్.బి నగర్ నుంచి ప్రస్తుతం ఉన్న రెడ్ లైన్ పొడిగింపుగా హయత్‌నగర్ వరకు 7.1 కి.మీ మేర ఈ లైన్ నిర్మిస్తారు. ఈ లైన్ చింతలకుంట, వనస్థలిపురం, ఆటోనగర్, ఆర్టీసీ కాలనీ మీదుగా వెళుతుంది. ఇది కూడా పూర్తిగా ఎలివేటెడ్ కారిడార్. ఈ లైన్‌లో 6 స్టేషన్లు ఉంటాయి.

# జగన్.. 'ఆంధ్రా ఎస్కోబార్'

విలాసవంతమైన బాత్‌రూమ్‌లు, మసాజ్‌రూమ్, మరుగుదొడ్డి కమోడ్‌లు, ఫ్యాన్‌లు, కళింగ బ్లాక్‌లోని విశాలమైన సమావేశ మందిరం, గజపతి, వేంగీ బ్లాక్‌లలో విదేశాల నుంచి తెప్పించిన రాజరికం ఉట్టిపడేలా కనిపిస్తున్న ఫర్నిచర్, ఇంటీరియర్‌ను చూసి చంద్రబాబు ఆశ్చర్యం వ్యక్తంచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. "నాగరిక ప్రపంచంలో ఇలాంటి సంఘటనలు కూడా జరుగుతాయా అన్నట్టు రుషికొండ ప్యాలెసను నిర్మించారు. ఒక వ్యక్తి విలాసవంతమైన జీవితం, స్వార్థం కోసం ఇంతగా బరి తెగించాడా? అని మైండ్‌బ్లోయిం గ్ అయింది. అందుకే జగన్‌ను నేను 'ఆంధ్రా ఎస్కోబార్' అనేది." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### రుషుల కొండపై ఎందుకింత విలాసం?

"ఇంత విలాసవంతమైన భవనాలను ఎందుకు నిర్మించారో అర్థం కావడం లేదు. రుషులు తపస్సు చేసిన రుషికొండ అంటే భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ఒక మైలురాయి. అలాంటి రుషికొండకు గుండు కొట్టించారు. పర్యావరణ ప్రేమికులు కొందరు దీనిపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌కు,హైకోర్టుకు ఫిర్యాదు చేసినా, కేంద్రం జోక్యం చేసుకున్నాసరే కనిపించకుండా ప్రజాధనంతో నిర్మాణాలు చేసేశారు. రుషికొండను తవ్వేసి విలాసవంతమైన భవనాలను నిర్మిస్తున్నారని సోషల్ మీడియాలో ప్రచారం జరగడంతో నేను, పవన్‌కల్యాణ్ స్వయంగా చూసేందుకు యత్ని స్తే అడ్డుకున్నారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని అడ్డగోలుగా ఎలా వ్యవహరించారో చెప్పడానికి ఇదొక కేస్ స్టడీ. ఇప్పుడు ఈ భవనాల వినియోగంపై నిర్ణయం తీసుకునే అధికారం ప్రజలే మాకు అప్పగించడం ప్రజాస్వామ్యం ఎంత బలమైనదో చెప్పడానికి ఉదాహరణ.

### ....తవ్వితే చాలామంది అధికారులు పోతారు

"రుషికొండ ప్యాలెసపై నాడు అన్నీ అబద్ధాలే ఆడారు. మొదట పర్యాటక ప్రాజెక్టులని చెప్పారు. ఆ తర్వాత ప్రధాని, రాష్ట్రపతి వంటివారు నగరానికి వస్తే విడిది కోసమని బుకాయించారు. చివరకు అసలు విషయం బయటపడింది. అస లు జగన్ మనస్సు ఏమిటో అర్థం కావడం లేదు. తాను రాజుని, రారాజుని, చక్రవర్తిని అనుకున్నాడో.. లేకపోతే శాశ్వతంగా అధికారంలో ఉండిపోతాననుకున్నాడో ఏమో, తెలియ దం లేదు. ప్యాలెస్ పనులను తవ్వితే చాలామంది అధికారులు పోతారు"

### దొంగలకు ఇంత ఇన్నోవేషనా?

"రాష్ట్రపతి భవన్, వైట్‌హౌసలో కూడా లేనివిధంగా కారిడార్ ఉంది. దొంగలకు ఇలాంటి ఇన్నోవేషన్ ఎలా వచ్చింది? ప్యాలెసలో పనిచేసే వారికోసం ఒక బ్లాక్ కట్టారు. 200 టన్నుల ఏసీలను ఏర్పాటు చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. గత ఐదేళ్లు అణగదొక్కేపాలన సాగింది. దీంతో పత్రికా రంగం కూడా నోరెత్తలేకపోయింది. మళ్లీ దుర్మార్గులు గెలిస్తే విశాఖలో సముద్రాన్ని కూడా మిగిల్చే పరిస్థితి ఉండదు. ప్రధాని, రాష్ట్రపతి విశాఖ వస్తే నేవీ గెస్ట్‌హౌసలో బస చేస్తారుగానీ, ఇలాంటిచోటకు ఎందుకు వస్తా రు?"

### అప్పుడూ, ఇప్పుడూ పోరాటమే..

"వైసీపీ నేతలు కొందరు ఇప్పుడు ఏవేవో అంశాలపై ప్రభుత్వ అభిప్రా యం అడుగుతున్నారు. ఆ పార్టీ నేతలకు ఏమాత్రం సిగ్గు, ప్రజలంటే భయం ఉంటే రుషికొండ ప్యాలెసపై సమాధానం చెప్పాలి. ఆ పార్టీ నాయకుడే కాదు.. అతన్ని వెనకేసుకొచ్చే నేతలు కూడా బాధ్యత వహించాలి. సంఘ విద్రోహశక్తులతో పోరాటం చేశా. ఇప్పుడు రాజకీయం ముసుగులో తప్పులు చేసిన వారిపై పోరాడుతున్నాను. ఇలాంటి వారిని భావితరాలు కూడా ఛీ కొట్టాలి"

### అందరి సలహాపై రుషికొండపై నిర్ణయం

విశాఖలోని రుషికొండ ప్యాలెసను ఎలా ఉపయోగించాల నే దానిపై అందరి సూచనలు, సలహా లు తీసుకుని నిర్ణయం తీసుకుంటామ ని సీఎం చంద్రబాబు తెలిపారు. 'ప్రజాధనం అంటే బాధ్యత లేని, ప్రజలంటే లెక్కలేని, ప్రజాస్వామ్యమంటే భయంలేని పాలకులు కట్టిన నిర్మాణాలను మీడియా, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించాను. ప్రభుత్వ సొమ్ము రూ.కోట్లు కుమ్మరించి, వ్యక్తిగత విలాసాల కోసం కట్టిన ఈ భవనాలను రాష్ట్రం కోసం ఎలా ఉపయోగించుకోవాలో చర్చిస్తున్నామని 'ఎక్స్'లో ఆయన పేర్కొన్నారు. "జగన్ వంటి వ్యక్తులు రాజకీయంగా పనికొస్తారో, లేదో అనేదానితోపాటు రుషికొండ ప్యాలెస్ పేరుతో జగన్ చేసిన అరాచకాన్ని ప్రజల్లో చర్చకు పెడతాం. ప్యాలెసను మొత్తం వీడియో తీసి ప్రజలకు అందుబాటులో ఉండేలా ఆన్‌లైన్‌లో ఉంచు తాం. ప్రజలను ప్యాలెస్ సందర్శనకు అనుమతి స్తాం. ప్యాలెసపై వారి అభిప్రాయాలను తీసుకున్న తర్వాత, దీనిని దేనికి ఉపయోగించుకోవచ్చుననే దానిపై నిర్ణయిస్తాం" **- సీఎం చంద్రబాబు**

# మార్చండి.. మా కులాన్నీ చేర్చండి

## బీసీ కమిషన్‌కు వినతుల వెల్లువ




వరంగల్: 'బీసీల్లోని ఏబీసీడీఈ వర్గాలను పునర్వర్గీకరణ చేయాలి. బీసీ కులాలను అవమాన పరిచేవారిని కట్టడి చేసేందుకు 'బీసీ అట్రాసిటీ యాక్ట్'ను తీసుకు రావాలి. దూదేకుల కులం వారిని బీసీ-డీ నుంచి బీసీ-సీలోకి, సగర ఉప్పర కులస్థులను బీసీ-డీ నుంచి బీసీ-ఏ లోకి, ముదిరాజ్‌లను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి, ఒడ్డెర కులస్థులను బీసీ-ఏ నుంచి షెడ్యూల్ తెగ (ఎస్టీ)లోకి మార్చాలి'అని శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రాష్ట్ర బీసీ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో ఆయా వర్గాల నుంచి వినతులు వెల్లువెత్తాయి. స్థానిక సంస్థల్లో కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాను ఖరారు చేసే అంశంపై బీసీ కమిషన్ ఆయా వర్గాలనుంచి అభిప్రా యాలను సేకరిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కులాలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని, ఇంతవరకు రాజకీయ ప్రాతినిధ్యంలేని కులాలకు అవకాశం ఇవ్వాలని, వీరముష్టి పదం తొలగించి ఆ కులం వారికి 'వీరభద్ర'పదాన్ని వాడాలని కమిషన్‌కు విన్నవించుకు న్నారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిలు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, బీసీ కులసంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు సేకరించారు.

### ఇది బృహత్తర కార్యక్రమం: గోపిశెట్టి నిరంజన్

తెలంగాణలో స్థానిక సంస్థల వారీగా రిజర్వేషన్ దామాషాను ఖరారు చేసేందుకు ప్రభుత్వం బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. బహిరంగ విచారణలో మొత్తం 235 అభ్యర్థనలు కమిషన్‌కు అందాయని తెలిపారు. హనుమకొండలోని బాలికల హాస్టల్‌లో వసతులు సరిగా లేవని ఫిర్యాదు అందిందని ఆ సమస్యలకు పరిష్కారం చూపుతామని నిరంజన్ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్ అమలుపై హైకోర్టు ఏ నిర్ణయం తీసుకున్న గౌరవిస్తామన్నారు. కానీ, ఇప్పటివరకు హైకోర్టు తీసుకున్న నిర్ణయాలు, ఆదేశాలు తమకు అందలేదన్నారు.

# పక్షం రోజుల్లో ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపిక

నిర్మించుకోవాల్సి ఉంటుంది. ఈ ఇళ్లకు ప్రత్యేక డిజైన్ అంటూ ఉండదు. లబ్ధిదారులకు ఉన్న జాగా ఆధారంగా వారే కావాల్సిన ఆకృతిలో నిర్మించుకోవచ్చు. అయితే వంటగది, మరుగుదొడ్డి కచ్చితంగా ఉండేలా చూడాలి.

### దశలవారీగా సొమ్ము విడుదల

ఇందిరమ్మ ఇళ్లకు పునాదులు నిర్మించుకున్నాక రూ.లక్ష, గోడల నిర్మాణం తర్వాత రూ.లక్షన్నర, పైకప్పునకు రూ.లక్షన్నర చొప్పున చెల్లిస్తాం. ఇంటి నిర్మాణం పూర్తయ్యాక మిగతా మొత్తం అందజేస్తాం. ఈ సొమ్మును బ్యాంకు ఖాతాకు ఆన్‌లైన్ ద్వారా జమ చేస్తాం. తొలిదశలో కేవలం సొంత జాగా ఉన్నవారికే ఇళ్లను మంజూరు చేస్తాం. తదుపరి విడతలో భూమిలేని నిరుపేదలకు స్థలం ఇచ్చి నిధులు అందజేస్తాం. నియోజకవర్గానికి 3,500కు తగ్గకుండా ఇళ్లను మొదటి విడతలో మంజూరు చేస్తున్నాం. నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించేలా చూస్తాం. ఈ ఇళ్ల నిర్మాణ పర్యవేక్షణ కోసం 16 శాఖల నుంచి సిబ్బందిని సమీకరిస్తున్నాం.

### నిధులను సమీకరించుకుంటాం..

తొలిదశ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ.20వేల కోట్ల వరకు ఖర్చవుతాయి. బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.7,740 కోట్లను కేటాయించింది. కేంద్రం నుంచి వీలైనన్ని ఎక్కువ నిధులు పొందేందుకు ప్రయత్నిస్తున్నాం. గత ప్రభుత్వం చేపట్టి వదిలేసిన ఇళ్లను కూడా పూర్తి చేస్తాం. అవసరమైన నిధులను వివిధ మార్గాల్లో సమీకరించుకుంటాం. కొత్తగా ఏర్పడే ఇందిరమ్మ కాలనీల్లో ప్రభుత్వమే మౌలిక వసతులు కల్పిస్తుంది.

### కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫొటోలు పెడతాం..

గత ప్రభుత్వం కేంద్రం నుంచి నిధులు తేవటంలో విఫలమైంది. మేం ఆ పరిస్థితి రాకుండా చర్యలు తీసుకుంటున్నాం. కేంద్ర నిబంధనలు అనుసరించటంతోపాటు అవసరమైతే కేంద్ర ప్రభుత్వ పెద్దల ఫొటోలు పెట్టాలంటే కూడా పెడతాం. మాకు భేషజాలు లేవు. సర్పంచుల పదవీకాలం పూర్తయినందున ప్రస్తుతం ఇందిరమ్మ కమిటీల్లో వారి ప్రాతినిధ్యం లేదు. తదుపరి దశ నాటికి వారు ఉండేలా అవసరమైతే జనవరి నాటికే సర్పంచ్ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేస్తాం.."అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

### ఈ టర్మ్ అంతా రేవంతే సీఎం

సీఎం రేవంత్‌రెడ్డిని మారుస్తారంటూ కొందరు పనిగట్టు కుని చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టర్మ్ పూర్తయ్యేందుకు ఇంకా నాలుగేళ్ల ఒక నెల సమయం ఉందని, అప్పటి వరకు రేవంతే సీఎంగా ఉంటారని చెప్పారు. తదుపరి కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి ఎవరనేది అధిష్టానం నిర్ణయిస్తుందన్నారు. ఏదో ఒకటి మాట్లాడాలన్న ఉద్దేశంతో విపక్షాలు లేనిపోని ప్రకటనలు చేస్తున్నాయని విమర్శించారు. ఒకట్రెండు రోజులు అటూఇటూ అయినా.. తాను చెప్పినట్టు రాజకీ య బాంబులు పేలటం తథ్యమని పేర్కొన్నారు.

# 5న రాష్ట్రానికి రాహుల్

చెప్పారు. గాంధీ భవన్‌లో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "దేశంలో ఏం జరుగుతున్నది అన్న దానిపై వాస్తవాలను తెలుసుకునే ప్రయత్నం ప్రధాని మోదీ ఎన్నడూ చేయలేదు. దానికి భిన్నంగా.. వాస్తవాలను తెలియాలని కోరుకునే వ్యక్తి రాహుల్‌గాంధీ. అందుకే కుల గణనపై కార్యక్రమంలో పాల్గొనేందుకు అంగీకరించారు. దీనినిబట్టే కుల గణనపై ఆయన చిత్తశుద్ధి స్పష్టమవుతోంది" అని వ్యాఖ్యానించారు. అలాగే, కుల గణనపై టీపీసీసీ తరపున ఈనెల 6 లేదా 7న అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని, నాయకుల సూచనలు, సలహాలను తీసుకుని వాటిలో సహేతుకంగా ఉన్నవి స్వీకరిస్తామని చెప్పారు. ఈ ప్రక్రియ సహేతుకంగా, సజావుగా, ఎక్కడా బ్రేక్ రాకుండా జరగాలన్నదే ప్రభుత్వం ఆలోచన అని చెప్పారు.

# మోదీజీ.. మీవన్నీ అపోహాలు, అవాస్తవాలే

వసూలు చేయడం లేదు. అంతేనా.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో గ్యాస్ సిలిండర్ల ధరాభారంతో మహిళలు సతమతమవుతుంటే.. కాంగ్రెస్ పాలిత తెలంగాణలో కేవలం రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇంటికి వస్తోంది. ఇప్పటి వరకూ 1.31 కోట్లకుపైగా సిలిండర్లను వారికి అందించాం. 42,90,246 మంది లబ్ధిదారులు నవ్వుతూ కిచెన్‌లోకి వెళ్లారు. అందుకే, వారంతా మా ప్రభుత్వాన్ని ఆశీర్వదిస్తున్నారు. పరీక్షల నిర్వహణ, యువతకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వడంలో పదేళ్ల వైఫల్యం తర్వాత.. అతి పెద్ద రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను ప్రభుత్వం చేపట్టింది. గడిచిన 11 నెలల్లో మా ప్రభుత్వం 50 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసింది. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించి నిరుద్యోగ యువతకు న్యాయం చేస్తోంది. బీజేపీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో నియామకాలు చేపట్టలేదు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పాఠశాల విద్యార్థులను తీవ్రంగా నిర్లక్ష్యం చేశారు. సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జీలను 40 శాతానికి పైగా పెంచాం. అందుకే, పదేళ్ల తర్వాత ఇప్పుడు వారిలో ఆనందం వెల్లివిరుస్తోంది. గతంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన మూసీ నదిని మేం ప్రక్షాళన చేసి.. పునరుజ్జీవింపజేస్తున్నాం. నాలాలు, చెరువులను పరిరక్షిస్తున్నాం. గత పదేళ్లుగా ఆక్రమించిన, ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన జల వనరులను మేం పరిరక్షిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంచు చెరువు భూమి కూడా కబ్జా కాలేదు. అంతేనా.. మేం ఫ్యూచర్ సిటీని సృష్టిస్తున్నాం. దీనికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ సిద్ధమవుతోంది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటుచేస్తున్నాం.

# కెనడా 'సైబర్ ముప్పు' జాబితాలో భారత్



ఒట్టావా/న్యూఢిల్లీ: ఇండియా విషయంలో కెనడా ప్రభుత్వం దుందుడుకు చర్యలకు పాల్పడుతోంది. ఇండియా నుంచి తమకు సైబర్ ముప్పు పొంచి ఉందని పేర్కొంది. ఏయే దేశాల నుంచి సైబర్ ముప్పు ఉందన్నదానిపై గత నెల 30న కెనడియన్ సెంటర్ ఫర్ సైబర్ సెక్యూరిటీ(సైబర్ సెంటర్) ఓ జాబితా విడుదల చేసింది. ఇందులో ఇండియాను సైతం చేర్చింది. నేషనల్ సైబర్ థ్రెట్ అసెస్‌మెంట్(ఎన్‌సీటీఏ) 2025%-%26లో చైనా, రష్యా, ఇరాన్, ఉత్తర కొరియా తర్వాత ఇండియా పేరును చేర్చడం గమనార్హం. భారత ప్రభుత్వం నియమించిన వ్యక్తులు గూఢచర్యం కోసం తమ ప్రభుత్వ నెట్‌వర్క్‌పై సైబర్ ముప్పు కార్యకలాపాలకు పాల్పడే ప్రమాదం ఉందని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ఎన్‌సీటీఏ జాబితాను ప్రతి రెండేళ్లకోసారి విడుదల చేస్తుంటారు. 2018, 2020, 2023%-%24 నాటి జాబితాలో ఇండియా పేరులేదు. తొలిసారిగా 2025%-%26 జాబితాలో ఇండియా పేరు చేర్చారు. ఇదిలా ఉండగా, భారత్ నుంచి సైబర్ ముప్పు పొంచి ఉందంటూ కెనడా విడుదల చేసిన జాబితాపై భారత విదేశాంగ శాఖ అధికారి రణ్ధీర్ జైస్వాల్ శనివారం అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రపంచ దేశాల అభిప్రాయాన్ని భారత్‌కు వ్యతిరేకంగా మా ర్చాలన్నదే కెనడా కుట్ర అని ఆరోపించారు.

## మాకు సెల్ టవర్ వెయ్యండి మహాప్రభో

లక్కిరెడ్డి పల్లె రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 2



లక్కిరెడ్డిపల్లి మండలం పాలెం గ్రామంలో ఉన్న చంచోలపల్లి గొల్లపల్లి,చిన్న పోతులపల్లి, బురుజు పల్లి, తదితర పల్లెలో చరవానిలు పనిచేయక సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఉద్యోగస్తులు, రైతులు, విద్యార్థులు అన్ని రంగాల వారు మాకు సెల్ టవర్ వేయండి మహా ప్రభో అని అధికారులను సెల్ టవర్ యాజమా న్యాన్ని వేడుకుంటున్నారు ఆ ఊర్లలో నివసిస్తున్నటువంటి ప్రజలు ఎయిర్టెల్ వోడాఫోన్ ఐడియా, బిఎస్ఎన్ఎల్ ఏ సెల్ టవర్ సిగ్నల్స్ తగలక ఏవైనా తొందరగా జరిగే కార్యక్రమాల కోసం బంధువులను, శ్రేయోభిలాషులను,స్నేహితులను ఆహ్వానించాలనుకున్న సెల్ పని చేయక పోవడంవలన వారికి ఫోన్ చేయాలంటే వీలు పడడం లేదని తెలియజేస్తున్నారు తప్పనిసరిగా మాట్లాడాలనుకుంటే దూరంగా ఉన్న కొండెక్కి గాని, లేదంటే కోణంపేట పరిసర ప్రాంతాల్లోకి వచ్చి మేము ఫోన్ చేయాల్సి వస్తోందని వాపోతున్నారు ముఖ్యంగా ఆ పల్లెల్లో నివసిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగులు మా అమ్మా నాన్నను బంధువులను తోడబుట్టిన వారిని చూడడం కోసం ఇంటికి పోలేని పరిస్థితిలో ఉన్నామని తెలియజేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు, సెల్ టవర్ యజమానులు బిఎస్ఎన్ఎల్ గాని, ఎయిర్టెల్ గాని, వోడాఫోన్ గాని, ఎదో ఒక టవర్ వెయ్యాలని కోరుకుంటున్నారు



## రూ.42,362 కోట్లతో విజయవాడ, విశాఖల్లో మెట్రో రైల్ ప్రాజెక్ట్

జనసముద్రంన్యూస్, నవంబర్ 2, అమరావతి. ఏపీలో విజయవాడ మరియు విశాఖలలో మెట్రోరైలు ప్రాజెక్టులను చేపట్టేందుకు 2024 ధరల ప్రకారం రూ.42,362 కోట్లు సమకూర్చాలని కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఏపీ పునర్విభజన చట్టం-2014 ప్రకారం మెట్రోరైలు ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్రమే నిధులివ్వాలని, రెండు నగరాల్లో కలిపి 258 ఎకరాల భూ సేకరణకు అయ్యే రూ.2,799 కోట్లు మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని తెలిపింది.



## సకాలంలో టాక్స్ లు కట్టండి, పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడండి: కమిషనర్ వేణుబాబు.

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 2.

శనివారం రోజు మాచర్ల పట్టణ పురపాలక సంఘ%శీ% పరిధిలో పాపర్టీ టాక్స్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా, పన్ను బకాయి దారుల దగ్గర కు స్వయంగా కమీషనర్ వెళ్లి, 50000/- రూపాయలు పైన ఉన్న టాక్స్ లను చెల్లించే విధంగా సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ వెళ్లి రామ టాకీస్ జానీ దగ్గర ప్రాపర్టీ టాక్స్ 53000/- రూపాయలు చెక్కును, "కమీషనర్ స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో %=. ఱ% వెంగయ్య, పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు. సకాలంలో టాక్స్ లు కట్టండి పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడండి అని కమిషనర్ పట్టణ ప్రజలకు తెలియజేశారు.





## కారంపూడి శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో దాతల సహాయంతో 300 మందికి అన్నప్రసాద భోజనం పంపిణీ

జనసముద్రంన్యూస్, నవంబర్ 2 ,కారంపూడి, పల్నాడు జిల్లా.

కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద ప్రతిఎవ శనివారం 300 మందికి జరిగిన అన్న ప్రసాద భోజనాల కార్యక్రమం .దాతలుగా సహకరించిన వారు ముచ్చర్ల రామకోటేశ్వరరావు ధర్మపత్ని శైలజ, సూరే వెంకటేశ్వర్లు ధర్మపత్ని సీత, గుండా వెంకట ఉమామహేశ్వరరావు ధర్మపత్ని అనురాధ, గర్రెరామారావు ధర్మపత్ని లక్ష్మీ వెంకటనారాయణమ్మ, కొమ్మూరి కోటేశ్వరరావు ధర్మపత్ని నాగలక్ష్మి, కోట పూర్ణచంద్రరావు ధర్మపత్ని విజయలక్ష్మి దాతల కుటుంబ సభ్యులు సహకారం అందించారు. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో జిల్లా వాసవి క్లబ్ వైస్ గవర్నర్ భవిరిశెట్టి రామారావు ,వాసవి సేవాదళ్ మహిళా కమిటీ ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి , ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత, కందుకూరి దేవి, కరాలపాటి లీలావతి, ఉటుకూరి వాణి, యక్కల లక్ష్మి, పల్లా పద్మ తదితరులు నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ కు వార్నింగ్.. షర్మిలకు రక్షణ కల్పిస్తానన్న పవన్



జనసముద్రంన్యూస్, నవంబర్ 2, మంగళగిరి.

దీపావళి సందర్భంగా దీపం-2 పథకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతో పాటుగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ విడివిడిగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. శ్రీకాకుళంలో చంద్రబాబు ఆ పథకం మొదలుబెట్టగా, ఏలూరు జిల్లాలో ఈ పథకం ప్రారంభోత్సవం తర్వాత వైసీపీ ప్రభుత్వం, మాజీ సీఎం జగన్ పై పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 11 సీట్లు వచ్చినా వైసీపీ నోళ్లు లెగుస్తున్నాయని, ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కాళ్లు విరగ్గొట్టి కూర్చోబెడతామని పవన్ డెడ్లీ వార్నింగ్ ఇచ్చారు. సోషల్ మీడియాలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని, తొక్కి పట్టి నారతీస్తానని హెచ్చరించారు. భవిష్యత్తులో వైసీపీ నేతల నోళ్లు లేవకుండా చేస్తానని పవన్ చేసిన వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. తమది మంచి ప్రభుత్వమే గానీ, మెతక ప్రభుత్వం కాదని, యుద్ధం కావాలంటే మంచి పాలనతో యుద్ధమే చేస్తానని పవన్ కళ్యాణ్ అన్నారు. వైసీపీ దోపిడీ వల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, అందుకే వారిని తరిమికొట్టినా వాళ్ళ నోళ్లు మూతపడడం లేదని పవన్ అన్నారు. సోషల్ మీడియాలో నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకోమని, ఆడపిల్లలను ఇబ్బంది పెట్టేలాగా పోస్టులు పెడితే చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు.ఆడబిడ్డల మానప్రాణాలకు ఇబ్బంది కలగకుండా చూడడమే తమ ప్రభుత్వ లక్ష్యం అని, ఆడపిల్లల గురించి అసహ్యంగా తాము మాట్లాడలేదని పవన్ అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, గత ప్రభుత్వం పథకాల సరిగా అమలు చేయలేదని పవన్ అన్నారు. హామీలు అమలు కాకుంటే జన సైనికుల ప్రేమ ఎంత బలంగా ఉంటుందో కోపం కూడా అంతే బలంగా ఉంటుందని, పదవి వచ్చిన తర్వాత పదింతలు ఎక్కువగా కష్టపడే వ్యక్తిని తాను అని చెప్పారు. ఇక, తనకు ప్రాణహాని ఉందని షర్మిల దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం తప్పకుండా ఆమెకు రక్షణ కల్పిస్తుందని చెప్పుకొచ్చారు. అమ్మా షర్మిల మీ అన్న రక్షణ కల్పించలేకపోయాడు.. కానీ, మీకు ఈ కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది అని పవన్ అన్నారు. బాధ్యత గల నాయకురాలిగా విమర్శలు చేయొచ్చని, కానీ ప్రాణహాని ఉందంటే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి షర్మిలకు రక్షణ కల్పిస్తామని చెప్పారు.



## అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 02.

మాచర్ల పట్టణంలోని, శ్రీశైలం రహదారిలో గల శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో శనివారం మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో సత్కరించారు. కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో నిర్వహించే పూజాధి కార్యక్రమాలు సేవా కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే జూలకంటి కి ఆలయ కమిటీ సభ్యులు వివరించారు.



## మాత అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో మహా అన్నదాన కార్యక్రమం ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి.

జన సముద్రం న్యూస్ మాచర్ల నవంబర్ 02.

మాచర్ల పట్టణంలోని సొసైటీ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ మాతా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి దేవాలయంలో శనివారం నుండి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే జూలకంటి కి ఆలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆలయ ప్రాంగణంలో వేద ఆశీర్వచనాలు అందజేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉప ఆలయాల గురించి ప్రతినిత్యం జరిగే కార్యక్రమాల గురించి భక్తి నివేదనాల గురించి వేద పండితులు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డికి వివరించారు అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.





## మల్లిడి శ్రీనివాసరెడ్డి శ్రీమతి పద్మావతి దంపతులు స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,నవంబర్:02తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది..8వరోజు మాలధారణ చేసిన స్వాములు కి కార్తీక శనివారం సందర్భంగా మల్లిడి శ్రీనివాసరెడ్డి శ్రీమతి పద్మావతి దంపతులు భిక్ష ఏర్పాటు చేశారు. అని ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు మరియు శ్రీనివాసరెడ్డి కుటుంభం మరియు ఆయన బంధువులు,మిత్రులు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉంది భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు.



## బలభద్రపురంలో "ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" ప్రారభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి.

జనసముద్రం న్యూస్: బిక్కవోలు, నవంబర్:02 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని" ప్రారంభించిన అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల నాయకులు, బలభద్రపురం నాయకులు, నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి(%వఇ% ఎంపీటీసీ)నల్లమిల్లి సుబ్బారెడ్డి (దత్తుడు సుబ్బారెడ్డి)మల్లిడి కనక ప్రసాద్ రెడ్డి(దొరబాబు)మల్లిడిబసుబ్బారెడ్డి మరియు ఇతర నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## టీచర్ ఆదిమూలం రామచంద్రకు మాతృవియోగం

లక్కడిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 2



అన్నమయ్య జిల్లా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర రామాపురం మండలం బి రాచపల్లి ఎంపీపీ ఎస్ స్కూల్ నందు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్నాడు ఆయన తల్లి సుబ్బమ్మ శనివారం మధ్యాహ్నం రెండు గంటల సమయంలో స్వర్గస్తులైనారు రేపు అనగా ఆదివారం 10 గంటల లోపు కర్నూతల మర్రిచెట్టు వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు జరుగుతాయని బంధువులు,స్నేహితులు శ్రేయోభిలాషులు, అందరూ వచ్చి ఆయన అమ్మగారిని కడసారి చూడాలని ఆయన బాదాప్త హృద యంతో తెలియజేశాడు

## ఆదివారం అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు జిల్లా పర్యటన

రాయచోటి - జనసముద్రం దినపత్రిక నవంబర్, 2



ఆదివారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు, అన్నమయ్య జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు శ్రీ బీ.సీ జనార్ధన్ రెడ్డి అన్నమయ్య జిల్లా పర్యటన సందర్భంగా ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంటల వరకు అన్నమయ్య జిల్లా టిడిపి నాయకులకు, కార్యకర్తలకు రాయచోటి స్టేట్ గెస్ట్ హౌస్ నందు అందుబాటులో ఉంటారు.లి కావున పార్లమెంట్ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని మనవి.



## నూతన "యువరాజ్" రెస్టారెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, వెల్దుర్తి మండలం, నవంబర్ 2. మండలంలోని మండాది గ్రామ సమీపంలోని హైవే ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన యువరాజు రెస్టారెంట్ ను మాచర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాధరణి మురళి , పంగులూరి అంజయ్య, మండాది గ్రామ మాజీ సర్పంచ్ గుజ్జుల పాపిరెడ్డి, మద్దెల శివప్రసాద్ మద్దెల నరేన్ కృష్ణ, తంగిల శివ నరసింహారావు , పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు బత్తుల అంకమ్మరావు, కార్యకర్తలు తూము పుల్లయ్య , బత్తుల రాంబాబు, మండాది గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# దీపం పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా: కూటమి పార్టీల నేతలు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.02.

గుడివాడలో దీపం-2 పథక లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందచేసిన నాయకులు దీపం-2 పథకం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడం జరుగుతుందని కూటమి పార్టీల నాయకులు పేర్కొన్నారు. గుడివాడ పట్టణం ఏలూరు రోడ్డులోని విజయ గ్యాస్ ఏజెన్సీలో కూటమి పార్టీల నేతలతో కలిసి...మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, కృష్ణా జిల్లా బిజెపి అధ్యక్షుడు గుత్తికొండ శ్రీ రాజబాబు దీపం-2 పథక లబ్ధిదారులకు.. ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మీడియాతో మాట్లాడుతూ.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా.. సీఎం చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోడీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు. అబద్దాలపై పాలన చేసిన వైకాపా... ఇప్పటికీ బుద్ధి మార్చుకోక ఆకాశంపైకి ఉమ్మి వేసినట్లు సామాజిక మాధ్యమాల్లో... కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తుందని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలకు మేలు చేసే కూటమి ప్రభుత్వంపై... వైకాపా సైకోలు చేసే ప్రచారాన్ని ప్రజలెవరు విశ్వసించరని... బుద్ధి మార్చుకోకపోతే గుణపాఠం తప్పదని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి.రామకోటేశ్వరరావు, జిల్లా బిజెపి నాయకులు సురే గాంధీ, టిడిపి నాయకులు వసంతవాడ దుర్గారావు, చేకూరు జగన్మోహనరావు, వీర్ల వెంకటేశ్వరరావు,అల్లాడ శ్రీనివాసరావు,పొట్లూరి కృష్ణారావు ,పోలాసి



ఉమయ్య గోకవరపు సునీల్, మహమ్మద్ రఫీ,గడ్డం ప్రకాష్ దాస్, కోలవెన్ను కృష్ణ, కూటమి పార్టీల నాయకులు, పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## షేక్.మహమ్మద్ అద్నాన్ జన్మదిన వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి - జనసముద్రం న్యూస్ నవంబర్,2

రాయచోటి పట్టణం అజయ్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన లయన్ షేక్ మహమ్మద్ గారి కుమారుడు షేక్.మహమ్మద్ అద్నాన్ మొదటి జన్మదిన వేడుకల్లో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు హాజరై అద్నాన్ ను ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు

# అగలి లో మండల సర్వసభ్య సమావేశం

### కొంతమంది అధికారులు సమావేశానికి హాజరే కాలేదు

### తూతు మంత్రంగా జరిగిన మండల సభ్య సమావేశం

అగలి మండల ప్రతినిధి, జనసముద్రం దినపత్రిక, నవంబర్ 2

మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ రేణుక కామరాజు అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం జరిగింది,ఈ సమావేశానికి హాజరైన ప్రభుత్వ అధికారులు శాఖాలవారీగా జరిగిన ప నులను వివరించడం జరిగింది,హౌసింగ్ ఇంజనీర్ మాట్లాడుతూ ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం నుండి 500 ఇల్లు మంజూరైనాయని వాటిని సర్వే చేసి ప్రభుత్వానికి పంపించడం జరిగిందని ప్రభుత్వం నుండి ఆదేశాలు వచ్చిన వెంటనే ఇంటి నిర్మాణం పనులను ప్రారంభం చేయవచ్చని తెలిపారు, కొత్తగా ఇంటి నిర్మాణం కొరకు అర్హులైన వారికి ప్రభుత్వం ద్వారా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు,మండల వైద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన పెట్టిన అంగవికల పింఛన్ కొరకు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి మంగళవారం మరియు శుక్రవారం వెళ్లి తమ దగ్గర ఉన్న సదరం సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేయించుకోవాలని తెలిపారు,మండల వెలుగు ఏపి ఎం మాట్లాడుతూ మహిళా సంఘం ద్వారా రుణాలను అందించడం జరిగిందని రుణాలు రికవరీ విషయంలో నియోజకవర్గంలో అగలి మండలం



మొదటి స్థానంలో ఉందని తెలిపారు, కార్యక్రమం మధ్యలో వచ్చిన జడ్పిటిసి ఉమేష్ మాట్లాడుతూ ఇప్పటికే మంజూరైన సిసి రోడ్ల నిధులు దాదాపు మూడు కోట్ల రూపాయలు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మంజూరు చేయడం జరిగిందని సమావేశంలో ఉన్న ప్రజాప్రతినిధులకు తెలిపారు వెంటనే పనులను ప్రారంభించి పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు, అయితే ఈ సమావేశానికి కొంతమంది అధికారులు హాజరు కాలేకపోవడం గమనా ర్హం , ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి, జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో శివన్న , సర్పంచులు కోడిపల్లి సర్పంచ్ నరసింహమూర్తి, హ ల్లికేర సర్పంచ్ ముద్ద రాజ్ , వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజ్, ఎంపీటీసీలు నాగోజి, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు



## మహేంద్ర మేదరకుల నూతన అసోసియేషన్ ఎన్నిక

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, గవరవరంలో నూతన అసోసియేషన్ నాయకులను అభినందిస్తున్న దృశ్యం, మేదర కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అని వంశపారంపర్య వృత్తిని కొనసాగించేందుకు అందుకు కావలసిన వెదురును అటవీ శాఖ ద్వారా ప్రభుత్వమే6 ఉచితంగా అందజేయాలి అని మేదరకుల సంక్షేమ సంఘం డిమాండ్ గవరవరం గ్రామంలోని మేదరకుల సంక్షేమ భవనం వద్ద ఏర్పాటుచేసిన సమావేశంలో ఈ మేరకు నాయకులు పాల్గొని ప్రభుత్వాన్ని మేదర కులస్తులకు రా మెటీరియల్ గా ఉపయోగపడే కలప రాను రాను తగ్గిపోతోందని దీంతో మేదర వృత్తి జీవనాధారంగా కలిగిన కుటుంబాలు అధోగతి పాలు అవుతున్నాయి అన్నారు. చేతి వృత్తుదారులకు అంద చేసే సంక్షేమ పథకాలు నిలిచిపోవడంతో దీనావస్థలో గడుపుతున్నామన్నారు. అనంతరం బాలగణపతి దేవాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీలక్ష్మీ గణపతి మేదర(మహేంద్ర ) సంఘం సంఘ ముఖ్య సలహా దారులు కోడే శోభనాద్రి , గౌరవ అధ్యక్షులు పాతకోట మస్యాద్రి, ప్రెసిడెంట్ శిరిగిరి సూరిబాబు, కార్యదర్శి జొరిగే రామమోహన్ రావు, కోశాధికారి చందా కోటేశ్వర, లను ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని సంఘ పెద్దలు పూలమాలలు వేసి అభినందించారు.

# ఏపి శాసనసభ బోగస్ సర్టిఫికేట్లు నిషేధిత చట్టాన్ని తీసుకరావాలి

**ప్రపంచ మహమ్మారి కరోనాపై విజయం సాధించినా, బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతలో విఫలమైన వైద్య ఆరోగ్య శాఖ**

**బోగస్ సర్టిఫికేట్ల సంస్థలు,బోగస్ సర్టిఫికేట్ల లబ్దిదారులు,బోగస్ సర్టిఫికేట్లను అనుమతించిన అధికారుల ముఠాపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లను నిషేధించి,ఏరివేసి వైద్య ఆరోగ్య శాఖను ప్రక్షాళన చేయాలి**

**ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ డిమాండ్**

రాయచోటి - జనసముద్రం దినపత్రిక నవంబర్ 2 రాష్ట్రంలో బోగస్ సర్టిఫికేట్లు బెడద రోజు రోజుకు పెరిగిపోతున్న పరిస్థితిలోనూ, బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతకు పూనుకోకుండా అధికారులల్లో ఉదశీనత వైఖరి పెరిగిపోతున్న తరుణంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ "ఏపి బోగస్ సర్టిఫికేట్లు నిషేధిత చట్టాన్ని తీసుకోరావాలని ఏపి డియస్సి కాంట్రాక్టు పారామెడికల్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి, జేఏసీ ప్రతినిధులు వి.యన్. ముని రెడ్డి, కందుకూరి రామయ్య,యం.చాంద్ బాషా,దార్ల శివరామయ్య, యస్.నజీర్ భాషా,పోలు రామలింగారెడ్డి తదితరులు ఒక ప్రకటన ద్వారా డిమాండ్ చేశారు.ప్రపంచ మహమ్మారియైన కరోనాపై విజయం సాధించినప్పటికీ హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లు ఏరివేతలో విఫలమైన వైద్య ఆరోగ్య శాఖ దీనస్థితి ఏమిటో అర్థం కావాడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2002 డిఎస్సీ కాంట్రాక్టు పారామెడికల్ రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ ద్వారా జరిగిన వ్రాత పరీక్షలో మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్ల పోస్టులకు మొత్తం 16,048 మంది హాజరయ్యారని వారు తెలిపారు.అందులో ప్రభుత్వ సంస్థలందు శిక్షణ పొందిన వారు 1274 కాగా,బోగస్ సర్టిఫికేట్ల సంస్థల మాఫియా మూఠా దగ్గర బోగస్ సర్టిఫికేట్లను కొన్నవారు కొందరు మాత్రమే అయితే, లబ్దిదారులు స్వయంగా అచ్చు వేయించుకొన్న బోగస్ సర్టిఫికేట్లు వారు 14,774 చాలా అధిక సంఖ్యలో ఉన్నాయని వారు తెలిపారు. బోగస్ సర్టిఫికేట్లుతో వ్యాపారం చేసిన వారిపై,బోగస్ సర్టి ఫికేట్లను అనుమతించిన అధికారుల ముఠా పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.వైద్య ఆరోగ్య శాఖ హెల్త్ అసిస్టెంట్ల బోగస్ సర్టిఫికేట్లను నిషేధించి,ఏరివేసి వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలని వారు కోరారు.ఈ బోగస్ సర్టిఫికేట్లు వ్యా పారం కేవలం వైద్య ఆరోగ్య శాఖ లో మాత్రమే కాదు, మున్సిపల్, పంచాయతీ రాజ్ శాఖ, దేవాదాయ శాఖ, రైల్వే శాఖ లందు కూడా విస్తరించిందని వారు తెలిపారు. 22 సంవత్సరల సుదీర్ఘ కాలంగా గడిచినా, ప్రభుత్వ ఖజానాకు భారీ గండి కొడుతున్న నివారణ చర్యలు లేకపోవడం సమాజానికి తీవ్ర ప్రమాదకరమని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బోగస్ సర్టిఫికేట్లు శాశ్వతంగా నిషేధించి ఏరివేయడానికి పటిష్ఠమైన ప్రత్యేక చట్టం చేయాల్సిన తక్షణ అవసరం ఉందని వారు పేర్కొన్నారు .అలాగే ప్రభుత్వం బోగస్ సర్టిఫికేట్లును ఏరివేయడానికి కఠిన నియమ, నిబం ధనలు, మార్గదర్శకాలు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.



## తగ్గని ఇసుక ధరలు

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలోని ఇసుక ధరలపై నిరసన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మికుల అసోసియేషన్ నాయకులు, ఇసుక ధరల నియంత్రణపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది అని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం పేర్కొంది. అసోసియేషన్ ముఖ్య నాయకుల సమావేశం తాడేపల్లిగూడెం రోడ్ లోని కార్యాలయం వద్ద యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి శుక్ల బోయిన రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం ఉచిత ఇసుకఅని చెబుతున్నా మరోపక్క వసూలు చేస్తున్నటువంటి తీరు వినియోగదారుల జేబులు గుల్ల చేస్తున్నాయన్నారు. ట్రాక్టర్ ఇసుక లోడింగ్ 500? బాటకి 500? డ్రైవర్ కి 500? అని దళారు 3000?వరకు ట్రాక్టర్లు కలిగిన దళారులు భారీ ఎత్తున వసూళ్లు చేస్తున్నారన్నారు. మరి కొన్ని చోట్ల బ్లాక్ మార్కెట్లోకి అమ్ముకునే విధంగా భారీ ఎత్తున డంపింగ్లు చేసి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత శాఖల అధికారులు ట్రక్కు ఇసుక అన్నీ కలిపి రెండువేల రూపాయలకు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. ఐరన్ సిమెంటు సామగ్రి విపరీతంగా రేట్లు పెరిగాయని, నిత్యవసర వస్తువుల ధరలు ఏ కూరగాయలు చూసినా కేజీ 80?రూపాయలు తక్కువ లేకుండా మార్కెట్లో విపరీతంగా ధరలో పెరిగి ప్రజలపై భారాల పడుతున్నాయని సమావేశంలో తెలియజేశారు. బూసి రామకృష్ణ, కే మురళి, డి రాజేష్, కె రాంబాబు, ఎస్కే మస్తాన్ వలి, సిహెచ్ వెంకట్, కె కృపావర్మ, టీ పాండు, ఎన్ శ్రీను ఎం చంద్రరావు, కే గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గుడివాడ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి ఎర్రం నాయుడు వర్ధంతి కార్యక్రమం

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.02.

ఎర్రంనాయుడు విగ్రహానికి నివాళులర్పించి... ఆయన సేవలను కొనియాడిన నాయకులు గుడివాడ పట్టణ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి ఎర్రం నాయుడు 12 వర్ధంతి కార్యక్రమాలను శనివారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలూరు రోడ్డులోని ఎర్రం నాయుడు విగ్రహానికి సీనియర్ టిడిపి నాయకుడు డాక్టర్ గోర్జి సత్యనారాయణ మరియు వెలమ సంక్షేమ సంఘ పెద్దలు పూల మాలలతో నివాళులర్పించారు. ఎమ్మెల్యే నుండి ఎంపీగా, కేంద్రమంత్రిగా చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన తెలుగు కిరణం కింజరపు ఎర్రం నాయుడని డాక్టర్ గోర్జి సత్యనారాయణ కొనియాడారు. శాసనసభ నుండి లోక్ సభ వరకు ప్రజా సేవే పరమావధిగా ప్రజా సంక్షేమమే ఊపిరిగా జన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన తెలుగు నాయకుడు.. ఎర్రం నాయుడు ఆదర్శప్రాయుడని సంఘ పెద్దలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బొడ్డు శివశ్రీ, గుడివాడ వెలమ సంక్షేమ సంఘ అధ్యక్షుడు ఘంటా ఆనంద్, కార్యదర్శి గులిపల్లి ప్రభాకర్, సంఘ పెద్దలు బొడ్డు నారాయణరావు, మూడేడ్ల రామారావు, వంగపండు బ్రహ్మాజీ, మూడేడ్ల శ్రీధర్, సబ్బాని రంగారావు, నందివాడ వైస్ ఎంపీపీ పూడి సుధాకర్, తెర్లి రాజేష్, గొర్రె రంగారావు, తదితరులు పాల్గొన్నారు.





## దీపం పథకం 2 క్రింద ఉచిత గ్యాస్ సిలిండర్లు

## ముఖ్య అతిథులుగా పోలవరం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు

జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఎం మంగరాజు ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న Hp గ్యాస్ కంపెనీ నందు దీపం 2 కార్యక్రమంలో పాల్గొన్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పోలవరం నియోజకవర్గంలో దీపం - 2 పథకం ద్వారా అర్హులైన మహిళలకు....ఉచిత గ్యాస్ సిలిండర్ల ని అందజేయాలని చూసించారు ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు పసుపులేటి రాము సుంకవల్లి సాయి చాట్రాతి ప్రసాద్ , గ్యాస్ డీలర్ పైదా దుర్గా నాలి శ్రీను మరియు NDA పట్టణ, మండల,స్థానిక నాయకులు, మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# ఆదిమూలం సుబ్బమ్మ మృతదేహానికి నివాళులు అర్పించిన మండిపల్లి,సుగవాసి





లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 2 అన్నమయ్య జిల్లా తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘ ప్రధాన కార్యదర్శి ఆదిమూలం రామచంద్ర మాతృమూర్తి శనివారం రెండు గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు కార్యకర్తల ద్వారా విషయం తెలుసుకొని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాజీ టీటీడీ బోర్డు మెంబర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగువాసి ప్రసాద్ బాబు ఆదిమూలం రామచంద్ర తల్లి సుబ్బమ్మ మృతదేహానికి నివాళులర్పించారు రామచంద్ర అన్నదమ్ములకు, వారి కుటుంబ సభ్యులకు మనో ధైర్యంగా ఉండాలని సూచించారు అంత్యక్రియలు ఆదివారం 10 గంటల లోపల మర్రిచెట్టు వద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో జరుగునని రామచంద్ర తెలియజేశాడు ఈ కార్యక్రమంలో మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్ ఆదిమూలం కుటుంబ సభ్యులు, వెంకటేష్ గురు స్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, చిన్న కృష్ణారెడ్డి, కావలి ఆంజనేయులు, గంటా వెంకటకృష్ణ, పోలీస్ గంగరాజు ఉప్పల నరేష్ రాజు, వట్టికాళ్ల రమణ పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నేతకు పరామర్శ

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, నవంబర్ 02, ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కొయ్యలగూడెం గ్రామంలో మేకల లక్ష్మీకాంతం చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ,జెట్టి గురునాథరావు, పార్టీ నాయకులు, వైఎస్ఆర్సిపి మండల అధికార ప్రతినిధి మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు మేకల అన్నవరంని పోలవరం, చింతలపూడి నియోజకవర్గాల వైఎస్ఆర్సిపి పరిశీలకులు జెట్టి గురునాథరావు పరామర్శించారు. ఇటీవల అన్నవరం మాతృమూర్తి లక్ష్మీకాంతం మృతి చెందడంతో శనివారం ఆయన నివాసానికి వెళ్లి సంతాపం వ్యక్తం చేసి లక్ష్మీకాంతం చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు నాయకులు అన్నవరం కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. టౌన్ కన్వీనర్ సంకుకొండ, పార్టీ నాయకులు మారిశెట్టి శ్రీను, గంటా శ్రీను, జుంగా బాబ్జి, పైడి ముక్కల కృష్ణ, చిటికెన నాగార్జున, పూలపల్లి రవి, తొండరాజు, పులపాకుల దుర్గారావు, వూసల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాడుతున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ , నవంబర్, 02,

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, దిప్పకాయలపాడు గ్రామంలో, పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 4280 రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి చంద్రశేఖర్ తెలిపారు ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దిప్పకాయలపాడు గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న తమకు అందిన ముందస్తు సమాచారంతో తమ సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట వాడుతున్న వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై తెలిపారు, ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## లఘు చిత్రాలను ఆదరించండి ,ఉచిత ప్రదర్శనకు ఆహ్వానం

జన సముద్రం న్యూస్,02నవంబర్,అనంతపురం.

లఘు చిత్రాల ద్వారా చక్కటి సందేశాత్మక చిత్రాలను అందిస్తున్న అనంత యువత చేస్తున్న కృషిని ఆదరించాలని వారు నిర్మించే చిత్రాలను అభినందించి ప్రోత్సహించాలని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్ష,కార్యదర్శి టివి రెడ్డి, కె . అల్తాఫ్ కోరారు .అనంతపురము నగరంలోని" ఫైట్ ఫర్ రైట్స్" ఆధ్వర్యంలో ప్రముఖ లఘుచిత్ర దర్శకులు తరిమెల రాజు దర్శకత్వంలో నిర్మించిన భ్రూణహత్యల గురించి అవగాహన కల్పించే చక్కటి చిత్రం "ప్రశ్న", ఈ చిత్రాన్ని 3వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక ఎస్ మాక్స్ థియేటర్లో ఉచిత ప్రదర్శన చేస్తున్నారు ,కావున ప్రతి ఒక్కరూ ఇటువంటి సందేశాత్మక చిత్రాలను చూసి అవగాహన పెంచుకోవాలని, ఆదరించి,అభినందించాలని పిలుపునిచ్చారు.



## పుల్లంపేట ఎంపీడీవోను... సత్కరించిన గోశాల దేవి

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ నవంబర్ 2 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండలం. మండల పరిషత్ అధికారి "పి జయశ్రీ" ని.. కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్. శాంతయ్య అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రైల్వే కోడూర్ నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి.శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

## రాష్ట్రస్థాయి యోగా పోటీలకు సిద్ధార్థ పాఠశాల విద్యార్థి ఎంపిక



జన సముద్రం న్యూస్ నవంబర్ 2 : పుల్లల చెరువు మండలంలోని ముటుకుల ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న కె వినోద్ రెడ్డి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి అండర్14-17 క్యాటగిరి యోగా ఛాంపియన్ షిప్ పోటీల్లో ప్రాతినిధ్యం వహించి అద్భుతమైన ప్రతిభను కనపరిచి రాష్ట్ర స్థాయి యోగా ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం శ్రీనివాస్ రెడ్డి,ప్రిన్సిపాల్ అంజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, ఎం శివారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ స్ ఏ మహేశ్వర్ రెడ్డి, నరసింహ నాయక్ తెలిపారు జిల్లాస్థాయి ఎంపిక కార్యక్రమం ఎస్. జి. ఎఫ్ జిల్లా కార్యదర్శి హాజీరా బేగం పర్యవేక్షణలో ఈనెల 1,2 తేదీలలో నెల్లూరు జిల్లాలో దర్గా దగ్గర పాల్గొన్నారు అండర్14-17 విభాగం యోగా పోటీల్లో ప్రతిబా కాన పరి చి నందుకు రాష్ట్రస్థాయి యోగా ఛాంపియన్ షిప్ పోటీలకు ఎంపికయ్యారు.



## 5 కోట్ల ఆంధ్రుల శ్రేయస్సే కూటమి ప్రభుత్వ లక్ష్యం

### -గుంతకల్లు యమ్ యల్ ఎ గుమ్మనూరు జయరాం

జనసముద్రం న్యూస్ నవంబర్ 02 ( పామిడి )

గుంతకల్లు నియోజకవర్గం, శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుంతకల్లు ఇంచార్జ్ నారాయణ స్వామి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్లు పట్టణము నందు గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ గత ప్రభుత్వం లో రోడ్లు ఎలా ఉన్నాయో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ప్రజలు పడిన కష్టాలను చూసి చలించిపోయిన చంద్రబాబునాయుడు 5 కోట్ల ఆంధ్రుల మేలుకొరకు మళ్లీ రోడ్ల మరమ్మతులు చేపట్టాలని దృఢ సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 860 కోట్లతో రహదారులు మరమ్మత్తులకు నిధులు కేటాయించారు. రాష్ట్రవ్యాప్తంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా గుంతకల్లు నియోజకవర్గంకు ఏడు వర్కులకు గాను 51 కిలోమీటర్లు మంజూరైనవి అందుకు 54లక్షలు ఖర్చు పెడుతున్నామని, గుంతకల్లు కసాపురం రోడ్డు నుండి మద్దికెర రోడ్డు వరకు, మరియు పామిడి నుండి గుంతకల్లు,నీలూరు పామిడి రోడ్డు, గుత్తి నుండి కసాపురం వరకు, గుత్తి నుండి పత్తికొండ రోడ్డు, పామిడి నుండి వజ్రకరూరు రోడ్డు గుంతలు పూడ్చి రోడ్డు మరమ్మతు చేయడం కంపచెట్ల తొలగించడం కల్వర్టు నిర్మాణము మరియు మరమ్మత్తులు చేయడం జరుగుతుందని గుమ్మనూరు జయరాం తెలియజేశారు.ఈ కార్యక్రమం లో గుంతకల్లు పట్టణ మరియు మండల టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు మరియు ప్రభుత్వ అధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేను విజయవంతం చేయండి.ప్రణవ్

**పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు**

**- కులగణన చరిత్రలో ఒక మైలురాయి.**

**- పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని పనులు పది నెలల్లో చేసి చూపించాం**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 02)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర కులగణన సర్వే ఒక బృహత్తర కార్యక్రమమని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ అన్నారు.కరీంనగర్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశానికి మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ఆయన పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికలు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారి భవిష్యత్తును నిర్ణయించేవని ఇందుకు ముందుగా ప్రభుత్వం చేపడుతున్న కులగణన సర్వేను ప్రతి ఒక్కరూ పాల్గొనేలాగా అందరూ కృషి చేయాలని కోరారు.ఈ సర్వే పట్ల అవగాహన లేని నాయకులు ఊర్లో పెళ్లికి కుక్కల హడవిడిలా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారని,సంబంధం లేని విషయాలకు ముడి పెట్టుకొని మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు



అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది నెలల్లో చేసి చూపెట్టమని ఇది ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి పురుమల్ల శ్రీనివాస్,మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్,సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ కమిటీ చైర్మన్ సత్తు మల్లేష్,మార్క్ ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఇతర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలు కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు ఫామ్ హౌజ్ లు.

**బినామీలు లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.శనిగరపు వెంకటేష్**

**కేటీఆర్ బావమరిది రాజు పాకాల డ్రగ్స్ వ్యాపారం .**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ నవంబర్2:

అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలు కేసీఆర్ కేటీఆర్ హరీష్ రావు ఫామ్ హౌస్లు అడ్డాలు హైదరాబాద్ నగరము శివారు ప్రాంతాలు పబ్బులు వీటి బినామీ యజమాని కేటీఆర్ నాటి తెలంగాణ సర్కారు పబ్బుల్లో డ్రగ్స్ అసాంఘిక కార్యకలాపాలకు బీజం వేసి కుటుంబాలు చిన్న భిన్నమైన అనేక సమస్యలు విధితమే దానిలో భాగమే సమంత, నాగచైతన్య కుటుంబం చిన్న భిన్నం అయింది.వీరి ఫామ్ హౌస్ లో చేయని అరాచకాలు లేవు ఎప్పుడు ఎవరిని ఏం చేస్తారో తెలియదు.వీరు చర్యలు తెలియకుండా అనేక సంఘటనలు జరిగినవి దీనిలో కేసీఆర్ ప్రభుత్వం గతంలో ప్రభుత్వ అధికారులను చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు వినియోగించి నందుకు వారు ఏమైనారో చూశారు అలాగే లిక్కర్ మాఫియా ఢిల్లీ మందు కవిత గతంలో కేసీఆర్ సర్కార్ వీరి కుటుంబాలతో ఏర్పాటు చేసిన ఫామ్ హౌజ్ లపై విచారణ జరిపి దీనిలో జరిగిన ప్రతి సంఘటనలను చట్టపరమైన చర్యలు తీసుకొని పాముహౌసులను లేకుండా చేయాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.కేటీఆర్ బావమరిది రాజు పాకాల తన డ్రగ్స్ వ్యాపారాన్ని విస్తరించడంలో భాగంగా వీరి సొంత ఫామ్ హౌజ్ ల చాటు మార్గముగా దొంగతనముగా వీరు చేస్తున్న దుశ్చర్యలు బయటపడడం వలన వీరు తప్పులు కప్పిపుచ్చు కోవడానికి మా కుటుంబ సాంప్రదాయ ప్రకారం విందు వినోదాలు చేసుకుంటు న్నామని వారు చేసే డ్రగ్స్ వ్యాపారం దొంగతనం బయటపడకూడదని ఎన్ని వితండవాదాలు చేసిన తప్పుకు శిక్ష తప్పదు డ్రగ్స్,లిక్కర్ అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలైన హరీష్ రావు కేటీఆర్ కేసీఆర్ ఫామ్ హౌజ్ లను వీరి బినామీ తక్షణం లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పి కోరుకుంటున్నాం.శనిగరపు వెంకటేష్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి





## ప్రభుత్వ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 2) చిగురుమామిడి మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశానుసారం రాష్ట్రంలోని ప్రతి ప్రభుత్వ కార్యలయంలో తెలంగాణ రాష్ట ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలని ఆదేశానుసారం కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బి సంపతి, కారి బింగి గణేష్ గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, ఏస్ సి సెల్ అధ్యక్షులు మాతంగి సతీష్ కుమార్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగర మల్లేశం, వడియాల సంతోష్, కనగండ్ల లింగయ్య, మంకలి బాబు తదితరులు పాల్గొన్నారు.





## వడ్ల కొనుగోలు కేంద్రాన్ని

## ప్రారంభించిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

జనసముద్రం న్యూస్ సదాశివ నగర్ నవంబర్ 02

సదాశివ నగర్ మండలంలో వడ్ల ప్రారంభించి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారుఎల్లారెడ్డి నియోజకవర్గం: ఈరోజు సదాశివనగర్ మండలంలోని కుప్రియల్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రారంభించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ మద్దతు ధరలు పోందాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు లేకుండా రైతులకు మోసం జరగకుండా తూకం వేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలలో లలో ఎవరైనా అక్రమ వసూళ్లకు పాల్పడితే ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రైతులను ఇబ్బంది పెట్టే కార్యక్రమాలు చేస్తే సహించేది లేదు అని ఎమ్మెల్యే మదన్ మోహన్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. రైతులు సంతోషంగా ఉంటే గ్రామాలు, రాష్ట్రాలు, మన దేశం సుభిక్షంగా ఉంటుంది అని అన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన వారిపైనా చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలి అని అధికారులకు ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశించారు

## లాభార్జనే ధ్యేయంగా పేద ప్రజల ప్రాణాలతో

## చెలగాటం ఆడుతున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ వైద్యుడు

### - సామాజిక కార్యకర్త - గట్టు సాయిరాం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 2 జమ్మికుంట)

జమ్మికుంట పట్టణంలో వాత్సల్య పిల్లల హాస్పిటల్ లో వారం రోజుల క్రితం జరిగిన సంఘటనను ఇప్పటివరకు కూడా జిల్లా వైద్యాధికారులు పట్టించుకోకుండా ఉండటం జమ్మికుంట పట్టణంలో ఒక ప్రశ్నార్థకంగా మారింది.దీనిని బట్టి చూస్తే వైద్యాధికారులు వాత్సల్య పిల్లల హాస్పిటల్ కు కొమ్ము కాస్తు న్నారా అని పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అ న్నారు. ప్రైవేట్ హాస్పిటల్ పెట్టి నాణ్యత లేని వైద్యాన్ని అందిస్తూ లాభార్జన ధ్యేయంగా అధిక మొత్తంలో 300 రూపాయల ఓపి ఫీజు తీసుకుంటూ మరియు టెస్టులు, మెడిసిన్స్, రాస్తూ ఇష్టం వచ్చినట్టు వ్యవహరిస్తు మమ్ములను అడిగే వారు లేరని వ్యవహరిస్తున్న వాత్సల్య పిల్లల హాస్పిటల్ పై తక్షణమే జిల్లా వైద్యాధికారులు స్పందించి చట్టపరమైన శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. లేనియెడల జిల్లా కలెక్టర్ గారికి మరియు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నాం

## రాష్ట్ర ప్రభుత్వం సామాజిక

## సర్వే చేపట్టడం హర్షనీయం సీఎం - ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

### బాణావత్ శంకర్ నాయక్ - రామస్వామి



వెల్దండ,నవంబర్,03(జనసముద్రం న్యూస్)

రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సర్వే చేపట్టడం హర్ష నీయమని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు బాణావత్ శంకర్ నాయక్ రామస్వా మిలు అన్నారు. సోమవారం వెల్దండ మండల కేంద్రంలో విలే కరుల సమావేశంలో వారు మాట్లా డారు.. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చి న హామీ ప్రకారం సామాజిక సర్వే చేపట్టడం పట్ల బ డుగు బలహీనవర్గాలు ఆనందం వ్యక్తం చే స్తున్నారని అన్నారు.ఈ సర్వే ద్వారా పేద ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నా రు.అదేవిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల మిస్ చార్జీలు పెంచడం పట్ల ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.



## చరణ్ తేజ ను పరామర్శించిన

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి

జన సముద్రం న్యూస్. అశ్వరావుపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్ బాబు అనుచరుడు అల్లాడి వెంకట రామారావు కుమారుడు చరణ్ తేజ ఇటీవల అనారోగ్యంతో ఖమ్మం మమత ఆసుపత్రిలో జూపల్లి రమేష్ బాబు చొరవతో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న చరణ్ తేజ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఏ విధమైన సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, కంచర్ల బాబి, సూరమానేని పని తదితరులు పాల్గొన్నారు.



## ఇందుర్తి నల్ల పోచమ్మ గుడి (స్వర్ణకార) నూతన కమిటీ అధ్యక్షులు ఎన్నుకోవడం జరిగింది

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 2: శనివారం రోజున ఇందుర్తి గ్రామ స్వర్ణకార కుటుంబ సభ్యులందరూ నల్ల పోచమ్మ గుడి ఆవరణలో సమావేశమై గుడి పునర్నిర్మాణం నిర్మించడానికి ...ఇందుకు గాను కమిటీని ఏర్పాటు చేస్తూ....అధ్యక్షులు ను ఎన్నుకు న్నారు.. అధ్యక్షుడుగా తాడూరి గోపాలస్వామి,ఉపాధ్యక్షులు గా కొక్కొండ శంకర్ ,ప్రధాన కార్యదర్శిగా కందుకూరి చంద్రమౌళి, కోశాధికారిగా కొక్కొండ రవీందర్ చారి, గౌరవ అధ్యక్షులుగా పెదోట రత్నమయ్య చారి, సలహాదారులుగా పె%శీ%దోట లక్ష్మణ చారి, కమిటీ సభ్యులుగా కొక్కొండ శ్రీహరి,పె%శీ%దోట మహేందర్ చారి, కందుకూరు రాజు, కొక్కొండ సత్యనారాయణ,పె దోట అమరేంద్ర చారి ,పెదోట రఘు, కొక్కొండ సతీష్, శ్రావణ్ ,శ్రీధర్ తదితరులు కమిటీని ఎన్నుకోవడం జరిగింది.



## చిన్నశెట్టి సత్యనారాయణ దూదిగం రాంబాబు లను పరామర్శించిన ఎమ్మెల్యే జారె

జన సముద్రం న్యూస్. దమ్మపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అనుచరుడు చిన్న శెట్టి మధు.ముత్తె శ్వరరావు వాళ్ల నాన్న ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చొరవతో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని మనోధైర్యం కల్పించారు అనంతరం మందలపల్లి గ్రామంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దూదిగం రాంబాబు పరామర్శించి మెరుగైన చికిత్స కోసం ఏ విధమైన సహాయం కావాలన్నా తనను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,సత్య ప్రసాద్, దమ్మపేట టౌన్ ప్రెసిడెంట్ చిన్న శెట్టి యుగంధర్. చిట్టిబాబు. పగడాల రాంబాబు. చామర్తి గోపి శాస్త్రి. కక్కిరాల రమేష్. చిన్న శెట్టి సత్యనారాయణ. మాజీ వైస్ ప్రెసిడెంట్ గట్ల సర్వేశ్వరరావు. కొయ్యల ప్రసాద్. నరేష్. గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు..



## రాష్ట్రం ప్రధాన కార్యదర్శి ఎరగని నాగన్న గౌడ్ సన్మానం

జనసముద్రం న్యూస్ అక్టోబర్ 3 హుజూర్నగర్ నియోజకవర్గ ప్రతినిధి అలవాల రవికుమార్ ఈరోజు హుజూర్నగర్ మండల రేషన్ డీలర్ల అధ్యక్షులు ఇట్టి మల్ల సువార్త మధు కార్యదర్శి రాగం లింగయ్య గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ వారు ఇందిరా కళావేదిక ఫ్రెండ్స్ మినిస్ట్రీ వారిచే సోషల్ సర్వీస్ ఎక్సలెంట్ డాక్టర్ అవార్డు గ్రహీత ఐ ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎరగాని నాగన్న గౌడ్ గారిని శాలవతో సత్కరించి అభినందన తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో హుజూర్నగర్ మండల రేషన్ డీలర్లు ధనమూర్తి అజమతుల్లా విజయ్ కుమారి నాగేశ్వరరావు శివ లీలా సుబ్బరాజు వీరమ కాశయ్య వీరలక్ష్మి అచ్చిరెడ్డి సత్యవతి ఇందిర తదితరులు పాల్గొన్నారు



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యుడు మదన్ మోహన్

జన సముద్రం న్యూస్ సదాశివ నగర్ నవంబర్ 02 కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఐకెపి సదాశివనగర్ మండలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసన సభ్యుడు మదన్ మోహన్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ క్యాంటీన్ లో అల్పాహారం, భోజనం, పిండి వంటలు,స్నాక్స్, కేటరింగ్ తదితర ఆహారపదార్థాలతో మహిళ స్వయం సహాయ సంఘాల ద్వారా నడపబడుతుంది అని అన్నారు. “మహిళాభివృద్ధిలో దేశానికి తెలంగాణ ఆదర్శం” అని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు ఇచ్చి మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఐ కె పి అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

## దోపిడి పీడన లేని సమ సమాజం కోసం పోరాడుదాం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పిలుపు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్ 2

మహబూబబాద్ పట్టణ పరిధిలో దేశంలో దోపిడీ పీడన లేని సమ సమాజం కోసం పోరాట పంతులు నేల రాలిన అమరుల ఆశయ సాధనకై ఉద్యమాన్ని ఉద్యమిద్దమ ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కే గోవర్ధన్ కామ్రేడ్ మండల వెంకన్నను పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ ల వారోత్సవం లో భాగంగా మహబూబాబాద్ మండలం కంబాలపల్లి గ్రామంలో సంద్రలగూడెం నుండి కంబాలపల్లి అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. అనంతరం బహిరంగ సభకు పార్టీ సబ్ డివిజన్ నాయకులు కామ్రేడ్ జంగిలి సోమనర్సన్న మాదారపు నాగరాజు అధ్యక్షతన కామ్రేడ్ సురేషన్న సైదులు సంస్మరణ బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ముఖ్య వక్తులుగా కామ్రేడ్ కే గోవర్ధన్ కామ్రేడ్ మండల వెంకన్నలు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం ఈ దేశ విముక్తి కోసం సాగుతున్న విప్లవోద్యమంలో అనేకమంది అమరు లైనారు. కామ్రేడ్ సురేషన్న కామ్రేడ్ సైదులు మానుకోట ప్రాంతంలో దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తూ మానుకోట ప్రాంతంలో వందల ఎకరాల పోడు భూములను పేద ప్రజలకు కొట్టించి పంచారు. ప్రజలలో పార్టీ ఆదరణ చూసి ఓర్వలేక ఇక్కడి దొరలు కామ్రేడ్ సురేష్ అన్నను మానుకోట ప్రాంతంలో ఫాతిమా స్కూల్ దగ్గర అరెస్టు చేసే అవకాశం ఉన్న పట్టుకొని కాల్చి చంపారు ఇలా చాలా మందిని రాజ్యం బూటకపు ఎన్కౌంటర్ పేరుతో కాల్చి చంపారు. నాటి నుండి నేటి వరకు పాలక పార్టీలు మారుతున్న వారి స్వభావం మాత్రం మారడం లేదు ప్రజా సమస్యల పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ శక్తులైన అదాని అంబానీ లపైఉన్న ప్రేమ ఓట్లు వేసి గెలిపించిన ప్రజలపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు భారతదేశ సంపదనంతా వారికి ధారధత%శీ% చేస్తున్నారు బ్యాంకులలో వారి అప్పులను మారి టోరియం చేస్తున్నారు పేద ప్రజలు బ్యాంకులలో అప్పులు తీసుకుంటే వాటిని మాత్రం మాఫీ చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆరు గ్యారెంటీ లను అమలు చేస్తామని అమలు చేయకపోగా రుణమాఫీని 50% మందికి మాఫీ చేసి రైతుల రుణాలు మాఫీ చేశామని చెప్పుకుంటూ మూసి పేరా లక్షల కోట్ల రూపాయలని కాజేయాలని చూస్తుందని విమర్శించారు వీటికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని అదే అమరులకు ఇచ్చే నిజమైన నివాలని వారు తెలిపారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శులు కామ్రేడ్ గౌని ఐలయ్య కామ్రేడ్ బండారు ఐలయ్యలు మాట్లాడుతూ అమరుల ఆశయ సాధనలో పునర అంకితమవుదామని దోపిడి పీడన లేని సమ సమాజ స్థాపన కోసం దున్నే వాడికే భూమి కావాలనె లక్ష్యంతో పీడిత రాజ్యం రావాలని కోరుకున్న అమరుల ఆశయాలను తుదకంట ముందుకు తీసుకు పోదామని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాద్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న సబ్ డివిజన్ కార్యదర్శులు కామ్రేడ్ గుజ్జు దేవేందర్ సామ పాపయ్య జిల్లా , డివిజన్ నాయకులు బట్టు భిన్నమ్మ తెలబోయిన లక్ష్మయ్య బోనగిరి మధు చైతన్య అశోక్ మహేష్ రఫీ లింగంపల్లి లింగన్న మధు ఎండి జబ్బర్ కళ్ళ వెంకటరెడ్డి సత్యం కుక్కమూడి యాకయ్య విజయ్ సుస్మిత్ రమ కల్పన మునిత అనిత పద్మ తిరుపతి తదితరులతో పాటు 500 మంది ప్రజలు బహిరంగ సభలో పాల్గొన్నారు.

## చలో కాచిగూడ బిసి విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభను విజయవంతం చేయండి

### బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జిడయ్య యాదవ్

దామరచర్ల మండల.నవంబర్ 2.(జనసముద్రం న్యూస్):

నవంబర్ 5న హైదరాబాద్ లోని కాచిగూడ అభినందన గ్రాండ్ హోటల్ లో నిర్వహించనున్న హలో బీసీ చలో కాచిగూడ బీసీ విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభను వందలాదిగా విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ పిలుపునిచ్చారు,ఇట్టి సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మండల కేంద్రంలొ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు,మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య గత 40 సంవత్సరాలుగా బీసీల కోసం అలుపెరగని పోరాటం చేస్తూ బీసీలు ఈరోజు రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా ఎదుగుదల కొరకు కృషి చేశారని కొనియాడారు,అదేవిధంగా ప్రభుత్వాలు మారిన విద్యార్థుల తలరాతలు మారట్లేదు అని ఆర్ కృష్ణయ్య పెంచిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ సంక్షేమ వసతి గృహాల లో చదువుకుంటున్న విద్యార్థుల మెస్ చార్జీలు పెంచాలని రాష్ట్రవ్యాప్తంగా ఆయన చేసిన పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఈరోజు విద్యార్థుల మేస్ చార్జీలు పెంచడం సంతోషకరమన్నారు,గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యార్థుల మేస్ చార్జీలు పెంచకుండా విద్యార్థుల స్కాలర్ షిప్ విడుదల చేయకుండా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలో నెట్టివేసిందన్నారు,నేటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల సమస్యలపై దృష్టి సారించి విద్యార్థుల మేస్ చార్జీలు పెంచుతూ విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్ మరియు స్కాలర్ షిప్ ను విడుదల చేస్తూ విద్యార్థుల



భవిష్యత్తును తీర్చిదిద్దే క్రమంలో ముందడుగు వేయడం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని హర్షిస్తూ స్వాగతిస్తున్నామన్నారు,అదేవిధంగా నవంబర్ 5వ తేదీన టైగర్ ఆర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా నిర్వహిస్తున్న హలో బీసీ చలో కాచిగూడ విద్యార్థి రాష్ట్ర సింహగర్జన సభకు వేలాదిగా విద్యార్థులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తు న్నామన్నారు. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జక్కా నాగేశ్వరరావు యాదవ్, నాగ రాజుగౌడ్, మధు,వెంకన్న,రాజేష్,హనుమంతు రావు,శ్రీనివాస్, మల్లయ్య, సురేష్, సతీష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపటిన విస్తృతస్థాయి కుల గణన సమావేశంలో పాల్గొన్నా ఎమ్మెల్యే మురళి నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ నవంబర్2 మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల వర్గీకరణ విస్తృతస్థాయి సమావేశంలో నియోజకవర్గ ప్రజలతో కుల వర్గీకరణ గురించి వివరించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్, జాటోత్ నాయక్ రామచంద్రు నాయక్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా కుల గణన మీటింగులు చేపట్టింది బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరగాలని కులగణన చేపట్టింది అందుకోసం ప్రత్యేక రూపకల్పనను ప్రతిపాదించారు నియోజకవర్గంలోని అన్ని కులాల ,వర్గాల, నాయకులతో ఎమ్మెల్యే కార్యాలయంలో వారి సూచనల సలహాల తీస్కొని, వారి ప్రతిపాదనల మేరకు దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేపట్టనున్నారు. తెలంగాణలో నవంబర్ 6 నుంచి కులగణన ప్రక్రియను ప్రారంభించనున్నారు అలాగే గాంధీ భవన్లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నాట్లు తెలిపారునవంబర్ 6 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఇందుకోసం 75 ప్రశ్నలను సిద్ధం చేశామన్నారు. కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, మొబైల్, రేషన్ కార్డు నంబర్, విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, భూములు, ఇల్లు, రిజర్వేషన్ ప్రయోజనాలు,అనేక విషయాలను పొందుపరిచమన్నారు కుల గణన అన్ని కులాల వారు పాల్గొని బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందిన్నారు, దేశంలోనే కుల గణన చేపట్టిన మొదటి రాష్ట్రం గా తెలంగాణ రాష్ట్రం ఖ్యాతి గడించనుంది.. పేద బలహీన వర్గాల వారు అత్యున్న స్థాయికి వెళ్లడానికి కుల గణన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.70% ఉన్న బలహీన వర్గాల వారు సామాజికంగా ఆర్థికంగా నిలతుక్కుపోవడానికి కుల గణన ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ నియోజకవర్గానికి చెందిన, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, పట్టణ పలు వార్డుల కౌన్సిలర్లు ,ఫ్లోర్ లీడర్లు,నియోజకవర్గ మండలాల మండల యూత్ అధ్యక్షులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు, జిల్లా ఓ బి సి సెల్ మండల ఓ బి సి సెల్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు, ఎస్సీ సెల్ మండల ఎస్టి సెల్ జిల్లా ఎస్టీ సెల్ మండల , గ్రామాల అధ్యక్షులు, గ్రామాల యూత్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు నాయకులు,మాజీ ఎంపీటీసీలు ,సర్పంచులు, ఉప సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్నేని వరమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్

మహబూబబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 2 మహబూబాబాద్ మండల కేంద్రంలోని వీఎస్ లక్ష్మీపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు మార్నేని వెంకటేశ్వర్లు తల్లి మార్నేని వరమ్మ మరణించగా వారి యొక్క పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అనంతరం ఎమ్మెల్యే వారి యొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటామని, అధైర్య పడవద్దఅని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ,మాజీ సర్పంచ్ ,ఎంపీటీసీ ,వార్డు మెంబర్లు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ నాయకులు, పార్టీ శ్రేణులు ,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.



జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 03,నవంబర్,2024

## పుల్లంపేట ఎంపీడీవోను. సత్కరించిన గోశాల దేవి



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
నవంబర్ 2 జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజక వర్గం పుల్లంపేట మండలం. మండల పరిషత్ అధికారి "పి జయశ్రీ" ని.. కలసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ ఎన్. శాంతయ్య అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రైల్వే కోడూర్ నియోజకవర్గ ఇన్చార్జి గోశాల దేవి.శాలువా కప్పి ఘనంగా సత్కరించారు

## కూలి వాడిపై టీడీపీ పార్టీ కార్యకర్తలు దాడి

**- పుల్లంపేట మండలంలో అరాచకాలు ఎక్కువ..!! ప్రశ్నించే వాళ్లు తక్కువ..!!**
**- ఎనో తూర్లు గవర్నమెంట్లు మారినా.. మా జీవితాలు ఇంతే.. అంటున్న బాధితుడు??**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
నవంబర్ 2
జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, పుల్లంపేట మండలం, శ్రీరాములు పేట లో నివాసం ఉంటున్న మల్లెం రమణ ఎలక్ట్రానిక్ వర్క్ చేసుకుంటు ఉండేవాడు. గత రాత్రి శుక్రవారం రమణ కు టీడీపీ పార్టీ కార్యకర్త కేతారాజు పల్లి కి చెందిన వెంకట సుబ్బయ్య ఫోన్ చేసి మా గ్రామంలో విద్యుత్ పోల్స్ కు లైట్స్ బిగించాలని చెప్పడం తో బాధితుడు రమణ ఉండి మీరు ఇచ్చే తక్కువ డబ్బుకు నేను లైట్స్ బిగించలేనని సమాధానం చెప్పడంతో, దళయుపల్లి కి చెందిన మల్లు రాజరెడ్డి, మణి, వెంకట సుబ్బయ్య, సాయి, హోర్సవర్ధన్ రెడ్డి, మణికంఠఈశ్వర్ రెడ్డి, నితీష్ కుమార్ రెడ్డి ఇంకా కొంతమంది భాధితుడు మణి ఇంటి దగ్గర కు వచ్చి దారుణంగా కొడుతుండగా భాధితుడు భార్య పోలీస్ స్టేషన్ కు వెళ్ళి పోలీసులు కు చెప్పడంతో, రాజరెడ్డి, వెంకట సుబ్బాయ్య భాధితుడిని కొట్టి బైక్ లో వేసుకొని దళయుపల్లి కి వెళ్తుండగా దారి మధ్యలో పోలీసులు అడ్డుపడి నా భర్త ప్రాణాలను కాపాడేరని పోలీసులు లేకుంటే నా భర్తచంపేవాళ్ళని, టీడీపీ పార్టీ నాయకులు కేషు ని తారుమారు చేయాలని చుస్తే, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తెలుపుతనని, భాధితుడు మల్లెం రమణ భార్య మల్లెం వెంకట సుబ్బమ్మ మీడియా కు తెలిపారు. ఈ విషయంపై విలేకరులు పుల్లంపేట ఎస్సై కి ఫోన్ చేయగా నిన్న డ్యూటీలో నేను లేను ఏం జరిగిందో సమాచారం తెలుసుకొని దాడి చేసిన వాళ్లపై కేసు నమోదు చేస్తామని చెప్పడం జరిగింది అంటూ రిపోర్టర్ చెప్పుకొచ్చాడు...

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కు హాజరైన వై నాగేశ్వరరావు యాదవ్



జనసముద్రం న్యూస్ నవంబర్ 02 ( డోన్ )
నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోయ వాండ్ల పల్లి గ్రామ సమీపనఉన్న వాల్మీకి గుహల వద్ద,వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమమునకు వై.నాగేశ్వరరావు యాదవ్, బీసీ యాదవ సాధికారిక సన్నిధి రాష్ట్ర అధ్యక్షులు వచ్చి వాల్మీకి మహర్షి దర్శనం చేసుకోవడం జరిగింది
ఈ కార్యక్రమంలో టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు మరియు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జూలకంటి



జనసముద్రం న్యూస్ మాచర్ల,
నవంబర్ 2 ,పల్నాడు జిల్లా.
మాచర్ల పట్టణం నందు నెహ్రూ నగర్ లో గల టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ స్థాయిలో 30 మంది లబ్ధిదారులకు 35 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పంపిణీ చేశారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరోగ్యశ్రీ లబ్ధిదారులకు బిల్లులు చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు.
అధికారం చేపట్టాక మాచర్ల నియోజకవర్గం లో 61 మందికి 60.80లక్షల నగదును లబ్ధిదారులకు పంపిణీ చేశామని ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు మరియు పలువురు టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కి హాజరైన పామిడి వీరా



జనసముద్రం న్యూస్ నవంబర్ 02 ( పామిడి )
నంద్యాల జిల్లా ప్యాపిలి మండలం బోయవాండ్ల పల్లి గ్రామ సమీపంలో వాల్మీకి గుహల నందు శ్రీ శ్రీ మహర్షి వాల్మీకి రథయాత్ర విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం లో పాల్గొన్న పరమపూజ్య జగద్గురు వాల్మీకి ప్రసన్నానంద పూరి మహాస్వామిజి మరియు ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా , పొగాకు రామచంద్ర వాల్మీకి సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఉద్యోగికి ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు



జనసముద్రం న్యూస్ జైపూర్:
జైపూర్ మండలంలోని బెజ్జాల గ్రామానికి చెందిన ఐద.సాయివర్ధన్ బీ ఎస్ ఎఫ్ కానిస్టేబుల్ గా సంవత్సరం పాటు శిక్షణ కాలం విజయవంతంగా పూర్తి చేసుకుని పుట్టి పెరిగిన గ్రామం బెజ్జాలకు చేరుకున్నారు. శనివారం బెజ్జాల మాజీ సర్పంచ్ తాటి జైపాల్ గౌడ్ స్థానిక యువకులు గ్రామస్తులు సాయివర్ధన్ కి ఘన స్వాగతం పలికి యువకులు,స్నేహితులు గ్రామస్తులతో కలిసి అభినందించి, శాలువాతో సత్కరించి సన్మానం చేశారు.మధ్యతరగతి కుటుంబానికి చెందిన తను పట్టుదలతో అహర్నిశలు కష్టపడి, తండ్రి ప్రోత్సాహంతో BSF కానిస్టేబుల్ గా ఎంపికయ్యానని సాయివర్ధన్ పేర్కొన్నాడు. పదకొండు నెలల కఠిన శిక్షణ అనంతరం బంగ్లాదేశ్ బార్డర్ లోని పశ్చిమ బెంగాల్ లో పోస్టింగ్ ఇచ్చారని ఈ సందర్భంగా తను చెప్పారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో చేరి దేశం కోసం సేవలు అందించడంపై సాయివర్ధన్ కుటుంబీకులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే కుంభంని మర్యాదపూర్వకంగా కలిసిన బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు



యాదాద్రి భువనగిరి జిల్లా
నవంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మాజీ వార్డు సభ్యులు గోరుకంటి సత్యలక్ష్మి - గండయ్యల పుత్రుని వివాహానికి హాజరుకావాలని వివాహ ఆహ్వాన పత్రిక ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మాజీ వార్డు సభ్యులు బెండే ప్రవీణ్,సామల వేణు,టంటం రాఘవేందర్,గోరుకంటి నరేష్ కుమార్,గోరుకంటి మహేష్ పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు

**- నియోజకవర్గంలో అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు**
**- ప్రతి గ్రామానికి స్మశాన వాటికలు ఏర్పాటు**
**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**
**- ప్రజల సౌకర్యార్థం గుంతలు లేని రోడ్లకు మరమ్మతులు**
**- జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

సంబేపల్లి, జనసముద్రం దినపత్రిక నవంబర్ 2:- ప్రతి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి రోడ్ల రూపురేఖలు మార్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు.
శనివారం సంబేపల్లి మండలంలోని సంబేపల్లిలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి గుంతలు లేని రోడ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖమంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో రోడ్లు గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఇకనుంచి పాదచారులు, వాహనదారులు రోడ్ల పైన వెళ్లేటప్పుడు ప్రశాంతంగా రోడ్ల పైన వెళ్లేందుకు గుంతలు లేని రోడ్లు కార్యక్రమం ద్వారా రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.
గతంలో ఇల్లు నిర్మించుకోవాలంటే ఇసుక సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని అలాంటి సమస్యను ప్రభుత్వం పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఇసుక అమ్ముకునేవారని నేడు అడిగిన ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకునేందుకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛని ఇవ్వడం జరిగిందని అధికారులు గానీ పోలీసులు గానీ ఎవరు కూడా ట్రాక్టర్లద్వారావెళ్లే ఇసుక బండ్లను ఆపకూడదన్నారు. నియోజకవర్గంలో చాలామంది పెన్షన్లకు అర్హులు ఉన్నారని అర్హులందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేసేందుకుక్యాబినెట్ఆమోదించడం జరిగిందన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.
రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజలు స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి గ్రామంలో స్మశాన వాటిక నిర్మించేందుకు సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడి స్మశాన వాటికకు స్థలాన్ని గుర్తించాలని మంత్రి జిల్లా కలెక్టర్ను సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాల పాటు ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ..... ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో మరమ్మతులకు గురైన రోడ్లను సరిచేసి వాహనదారులు, పాదచారులు ప్రశాంతంగా రోడ్ల పైన వెళ్లే విధంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపి చామల



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి..తెలంగాణ ఐటీ,పరిశ్రమలు మరియు అసెంబ్లీ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## పిడిఎఫ్ బియ్యం పట్టుకున్న అటవీ శాఖ అధికారులు



తనకు నియోజకవర్గం, నవంబర్ 2, (జనసముద్రం న్యూస్):
ఖానాపూర్ పట్టణంలోని ఓమిని లో పిడిఎఫ్ బియ్యం అటవీ అధికారులు తనిఖీలో భాగంగా పట్టుకున్నారు. శనివారం ఖానాపూర్ కేంద్రంలో అటవీ అధికారులు తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎఫ్ బియ్యంను పట్టుకొని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఖానాపూర్ కేంద్రంలో నుంచి ఓమినిలో అక్రమంగా తరలిస్తున్న 12 క్వింటాళ్ళ బియ్యం పట్టుకున్నామని అటవీ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనంతపూర్ గ్రామంలో మైనర్ బాలుడు బావిలో పడి మృతి



ఖానాపూర్ నియోజకవర్గం. నవంబర్ 2, (జన సముద్రం న్యూస్):
ఖానాపూర్ నియోజకవర్గం సిరికొండ మండలం అనంతపూర్ గ్రామానికి చెందిన తోడసం నాగు-ఇస్రుబాయి ల మైనర్ బాలుడు లాల్ సావ్ (10) శుక్రవారం కనబడకుండా పోయాడు. ఆ గ్రామ శివారు బావిలో పడి మృతి చెందిన విషయం శనివారం ఉదయం గ్రామస్తులకు బావిలో మైనర్ బాలుడు శవమై కనిపించాడు. మైనర్ బాలుడు మరణించిన విషయమై వారి తల్లిదండ్రులకు స్థానికులు సమాచారం అందజేశారు. చుట్టుపక్కల బావిలో మైనర్ బాలుడు మరణించిన సంఘటనపై ఆ గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపిక



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 02
ఈ నెల 2,3,4 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేశముద్రంలో జరిగే రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల బాలబాలికల బాస్కెట్ బాల్ పోటీలకు రాజోలు పాఠశాల విద్యార్థిని బి నవ్య శ్రీ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆళ్ళ రవికుమార్ తెలిపారు.
అలాగే నవ్య శ్రీ ఎంపికకు సహరించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కాశినాథ్ కు పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, దామోదర్, సురేష్, మోహన్, బికు, రాజేశ్వరి, రవికుమార్, కిషన్, కిరణ్, భవాని, వసంత, శ్రీదేవి, ప్రభాకర్ అభినందన తెలిపారు.

## మంత్రి శ్రీధర్ బాబును స్వాగతం పలికిన సేవాదళ్ నాయకులు





యాదాద్రి భువనగిరి జిల్లా జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి:
భువనగిరి పట్టణంలో స్వర్ణగిరి దేవాలయానికి రాష్ట్ర మంత్రివర్యులు ఐటీ మినిస్టర్ దుదిల్ల శ్రీధర్ బాబు గారు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయం విచ్చేసిన సందర్భంగా స్వాగతం రాష్ట్ర పిసిసి డెలిగేట్ తంగళ్ళపల్లి రవికుమార్ అండ్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ దేవస్థానం వారు సన్మానం చేసి పూజలో పాల్గొన్న మంత్రివర్యులు
ఈ కార్యక్రమానికి రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజు ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ కుమార్ ప్రవీణ్ మార్కెట్ డైరెక్టర్ తాడూరి నరసింహ మైనార్టీ లీడర్ కరీం భాయ్ సుధాకర్ నరసింహ యాదవ్ నాయిని వెంకటేష్ దర్గా ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బేకరీ నిర్వాహకులపై ఫుడ్ సేఫ్టీ అధికారిణి ఫైర్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్
భువనగిరిలో పలు హోటల్లో ఫుడ్ సేఫ్టీ అధికారిణి స్వాతి మున్సిపల్ సిబ్బందితో కలిసి ఆకస్మిక దాడులు నిర్వహించారు.రైతు బజార్ ఎదురుగా ఉన్న న్యూ లక్ష్మీ బెంగళూరు బేకరీ నిర్వాహకులు గడువు ముగిసిన లైసెన్స్ రెన్యువల్ చేయించుకోకపోవడంతో అధికారిణి స్వాతిని నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.లైసెన్స్ రెన్యువల్ చేయించుకున్నాకే బేకరీ ని కొనసాగించాలన్నారు.లేకపోతే సీజ్ చేస్తామని హెచ్చరించారు.


## కవ్వాల్ అభయారణ్యాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలి

జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 2
మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ అభయారణ్యాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ అదనపు కార్యదర్శి జి అశోక్ కుమార్ సూచించారు. శనివారం రోజున కవ్వాల్ అభయారణ్యంలో ఆయన జంగిల్ సఫారీ నిర్వహించారు. అడవులు, వన్యప్రాణుల సంరక్షణ గురించి ఆయన అటవీ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్థానికులతో సమన్వయం చేసుకుంటూ అడవులు, వన్యప్రాణుల సంరక్షణకు కృషి చేయాలని అటవీ అధికారులకు ఆయన సూచించారు.

## హన్మకొండ కలెక్టరేట్ లో బీసీ కమీషన్ చైర్మన్ ను కలిసి మెమోరండం అందజేసిన ఉల్లెంగల యాదగిరి



జనసముద్రం న్యూస్:
(నవంబర్ 2)హుజురాబాద్.
హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో 2-11-2024 శనివారం తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ చైర్మన్ గోపి శెట్టి నిరంజన్ గారిని కలిసి రజకుల సమస్యలపై మెమోరండం అందజేసిన నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉల్లెంగల యాదగిరి మైలారం మాజీ సర్పంచ్ మరియు రజక ఉద్యమ నేత మడేల్ వీరన్న.ఉల్లెంగల యాదగిరి మాట్లాడుతూ 77 సం.ల ఎస్సీ జాబితాలో చేర్చాలని పోరాటం చేస్తున్న మాకు న్యాయం చేయాలని,రజక ఫెడరేషన్ ను ఏర్పాటు చేసి చైర్మన్ నియమించాలని,10 లక్షల రూ. రజక బంధు ప్రకటించాలని,45 సం.లు నిండిన వృత్తిదారులకు పింఛన్ ఇవ్వాలని,ప్రభుత్వ కార్యాలయాల్లో ధోభీ పోస్టులు మరియు కాంట్రాక్టు మాకే కేటాయించాలని,మండల కేంద్రంలో అధునాతన మోడ్రన్ వాషింగ్ మిషనరి ఏర్పాటు చేయాలని, 10 లక్షల జీవిత బీమా సౌకర్యం కల్పించాలని బీసీ కమీషన్ చైర్మన్ నిరంజన్ దృష్టికి తీసుకువెళ్లారు అందుకు వారు సానుకూలంగా స్పందిస్తూ త్వరలో మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.



# పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో మెరుగైన ఆర్థో సేవలు ప్రజలందరూ ఉపయోగించుకోవాలి

## డా.కె. శ్రీధర్ సూపరింటెండెంట్

జనసముద్రం న్యూస్ : నవంబర్ 2
(పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్)

పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిలో ఆర్థో సర్జరీలు గతంలో నెలకు సరాసరి 4 జరిగేవి. ఇప్పుడు ఈ కేసులు గణనీయంగా పెరుగుతూ వచ్చి, ఆగస్టు నెలలో 29, సెప్టెంబర్ నెల లో 40, అక్టోబర్ నెలలో 51 జరిగినవి. ప్రస్తుతం పెద్దపల్లి ఆసుపత్రిలో సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యులు డా. కుమార్ ఎమ్మెస్ (ఆర్థో) , డా. శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెస్ (ఆర్థో) అందుబాటులో ఉన్నారని



ఎలాంటి క్లిష్టమైన ఆర్థో సర్జరీ ని సమర్థవంతంగా నిర్వహించడానికి సరిపడా నైపుణ్యం, అనుభవం ఆర్థో వైద్యులకు కలదు. క్లిష్టమైన హైహ్ రిస్క్ కేసులను హ్యాండిల్ చేయగల మత్తు వైద్య నిపుణులు పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారని కాళ్ళు వంకరగా పుట్టిన నవజాత శిశువులకు సంబంధించిన పోన్ సెట్టి క్యాస్టింగ్ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ మధ్యలో చేయడం జరుగుతుందని ఇప్పటి వరకు ఆరుగురు నవజాత శిశువు లకు చికిత్స అందిచడం జరిగింది.

ఈసందర్భంగా జిల్లా కలెక్టర్, పెద్దపల్లి ప్రత్యేకంగా హాస్పిటల్ సూపరింటెండెంట్ ని , ఆర్థో పేడిక్ వైద్యులను, మత్తు వైద్యులను, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని అభినందించడం జరిగింది. ఆర్థో విభాగానికి సంబందించి సేవలను జిల్లా ప్రజలు అందరూ వినియోగించుకోగలరని జిల్లా ఆసుపత్రి పెద్దపల్లి డా.కె. శ్రీధర్ సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

## జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

(జనసముద్రం న్యూస్) హుజూరాబాద్:

హుజూరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను జయన్న ఫౌండేషన్ నిర్వాహకులు, సింగాపూర్ మాజీ ఎంపీటీసీ గుడిపాటి జయపాల్ రెడ్డి -సరితల ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా తయారు చేయించిన 34 కిలోల జన్మదిన కేక్ ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేసి బల్మూరి వెంకట్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా సుమారు 98 మంది యువకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా పాల్గొని రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో జయపాల్ రెడ్డి సరితలు మాట్లాడుతూ%ా% విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఎన్ ఎస్ యుఐ పక్షాన పోరాడుతూ ఎన్ ఎస్ యుఐ నాయకునిగా, రాష్ట్ర అధ్యక్షులుగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా అంచలంచలుగా ఎదిగి కాంగ్రెస్ పార్టీలో బల్మూరి వెంకట్ మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని, వెంకట్ తో పాటు తాను కూడా ఉద్యమంలో పాల్గొన్న సందర్భాన్ని గుర్తు చేశారు. ఇలాగే ప్రజలకు సేవలందిస్తూ భవిష్యత్లో





ఉన్నత పదవులు పొందాలని, ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని మరిన్ని ఆకాంక్షించారు. రక్తదానం చేసిన యువకులను, కార్యకర్తలను అభినందిస్తూ మనం ఇచ్చే రక్తం ఆపదలోఉన్న ఇతరుల ప్రాణాలను కాపాడుతుందని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా రక్తదానం చేయాలని కోరారు. అనంతరం ప్రభుత్వాస్పత్రిలో సుమారు60మందిరోగులకు,డయాలసిస్ పేషెంట్లకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో దావకాన సూపరిండెంట్ రాజేందర్ రెడ్డి, ఆర్ఎంవో సుధాకర్ రావు, టీపీసీసీ ఎస్సీసెల్ రాష్ట్ర కన్వీనర్ ఇమ్మడి దయాకర్, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం, చెల్పూర్ మాజీ సర్పంచ్ పోలంపెల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి మోలుగూరి ప్రభాకర్, జమ్మికుంటఅధ్యక్షులుకసుబోసులవెంకన్న,మండలఅ ధ్యక్షులురాజేశ్వర్రావు, జేఏసి నాయకులు వెల్పుల రత్నం, వెల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు రంజిత్ రెడ్డి, పిట్టల మొగిలి, ఇంద్రారెడ్డి, అప్పల రఘుపతి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర

## వెనేక్కేపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్ 2)

సైదాపూర్:ప్రభుత్వం తరఫున ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి పంటను విక్రయించి మద్దతు ధర పొందాలని వెనేక్కేపల్లి విశాల పరపతి సహకార సంఘం చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెనేక్కేపల్లిలో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ

ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలనుసద్వినియోగంచేసుకోని,ఆర్థికఅభివృద్ధిసా



ధించాలన్నారు.

కొనుగోలు సెంటర్ కు నాణ్యమైన వడ్లను తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలన్నారు.ఏ గ్రేడ్ వరిధాన్యంకు 2320,సన్న వడ్లకు 500రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తుందాన్నారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని నిర్వాకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుండారపు శ్రీనివాస్,డైరెక్టర్ ములుపాల రవి, సంగం సీఈఓ శ్రీధర్,ఉద్యోగులు బిక్షపతి,రైతులు తాళ్లపెల్లి శ్రీనివాస్,వెల్దిరాజు,దుంపేటి ఆంజనేయులు,మాడెపు యాదగిరి,గొట్టపర్తి తిరుపతి,తాళ్లపెల్లి రాజు,సుంక అనిల్,మునిపాలశ్రీనివాస్,మునిపాలప్రసాద్,హమాలి కార్మికులు మద్ది భిక్షపతి,ఎగుర్ల రవి,కొమురయ్య, బీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే

**- తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్**

**- ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికిన విద్యార్థులు అధ్యాపక బృందం**

తుంగతుర్తి ప్రతినిధి నవంబర్ 2
జనసముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలకి విచ్చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల శామ్యూల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ....విద్యార్థుల యొక్క కాస్మోటిక్ డైట్ చార్జీలు పెంచినందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్యార్థుల తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు హాస్టల్ లో చదివే విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన వారిని వారికి ఈ కాస్మాటిక్ బిల్స్ మరియు




డైట్ చార్జీలు పెంచడం సంతోషదాయకం అన్నారు నేనుకూడానాచిన్నతనంలో హాస్టల్లో చదువుకున్నానని తన గత స్మృతులను నెమరు వేసుకున్నారు ఈ పాఠశాల విద్యార్థుల ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం ఘనస్వాగతం ఘన స్వాగతం పలికి నన్ను ఘనంగా సన్మానించడం సంతోషకరమన్నారు ఈ పాఠశాలలో ఉన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని మంచినీటి ఆరో ప్లాంట్ ను రెండు బోర్లను అదేవిధంగా జి ప్లస్ వన్ జి ప్లస్ టు అదనపు తరగతి గదులను మరియు డార్మెటరీ పనులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు అనంతరం పాఠశాల విద్యార్థులు మరియు అధ్యాపక బృందం ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో... కళాశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి తహసిల్దార్ ఎంపీడీవో ఎంఈఓ బోయిన లింగయ్య డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ పేరెంట్స్ కమిటీ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దాసరి శ్రీను జిల్లా నాయకులు కొండగడుపుల ఎల్లయ్య మండల పార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తప్పట్ల శంకర్ మండల నాయకులు మల్లెపాక సుమన్ బొంకురి నాగయ్య రంజిత్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ మహారాష్ట్ర జాతీయ రహదారిపై పోలీసుల ముమ్మర తనిఖీలు









జన సముద్రం న్యూస్, భీమారం: రామగుండం కమిషనరేట్ పరిధిలోని భీమారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కే శ్వేత జాతీయ రహదారి 63 పై శనివారం రోజునముమ్మర తనిఖీలు నిర్వహించారు భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ ప్రక్క రాష్ట్రమైన మహారాష్ట్రలో ఎన్నికలు ఉన్నందున అలాగే ప్రభుత్వ నిషేధిత వస్తువులు అలాగే సంఘవిద్రోక శక్తులు లను గుర్తించవచ్చునని తెలిపారు వారి వెంట భీమారం పోలీస్ సిబ్బంది ఉన్నారు

# మూసిలో గల్లంతై మరణించిన చిన్నారుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా ,భువనగిరి నియోజకవర్గ:
నవంబర్.02,జనసముద్రం న్యూస్

వలిగొండ మూసిలో దీపావళి రోజున చేపల వేటకు వెళ్లి గల్లంతై మరణించిన ఇద్దరు చిన్నారుల కుటుంబాలను శనివారం రోజున పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే కుంభం.మృతి చెందిన చిన్నారుల కుటుంబాలకు రూ.50,000/- వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వారితోపాటు వలిగొండ మాజీ ఎంపీపీ నూతి రమేష్ తదితరులు ఉన్నారు.



# మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ని కలిసిన మండల నాయకులు



దామరచర్ల మండలం.నవంబర్ 2.
(జనసముద్రం న్యూస్):

దామరచర్ల మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ అండ్ బి రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటిరెడ్డిని హైదరాబాద్ లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు, అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుండి అడవిదేవులపల్లి మండలం కాలువ కట్ట వరకు బీటి రోడ్డు మంజూరు చేయాలనీ వినతిపత్రం అందచేశామని మంత్రివర్యులు వెంటనే స్పందించి బిటి తారు రోడ్డు మంజూరు చేశారని ధన్యవాదాలు తెలిపారు.కలిసిన వారిలో వీర్లపాలెం మాజీ సర్పంచ్ అంజిరెడ్డి,మాజీ సర్పంచ్ బంటు కిరణ్,అడవిదేవులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలు నాయక్, బిఎల్ఆర్ బ్రదర్స్ వున్నారు.

# కులగణన ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లా విస్తృతస్థాయి సమావేశం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.02)

జనసముద్రం న్యూస్ ఆలేరులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణన ఇంటింటి కుటుంబ సర్వే పై జిల్లాస్థాయి విస్తృతస్థాయి సమావేశం డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య,ఎమ్మెల్సీ తిన్మార్ మల్లన్న,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.



ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,ఆలేరు మార్కెట్ కమిటీ పాలక వర్గం,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు,ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేసిన తిరుమల్ నాయక్



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

బీబీనగర్ మండల పరిధిలోని జంపల్లి గ్రామానికి చెందిన జిట్ట సత్తిరెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగింది. సత్తిరెడ్డి మరణం పట్ల పలువార్లు కన్నీరు మున్నీరయ్యారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దేవసోత్ తిరుమల్ నాయక్ రూ.5,000/- వేల రూపాయలు ఆర్థికసాయం అందజేశారు.ఇలాంటి నిరుపేద కుటుంబానికి ఇలాగే సహాయం చేస్తూ ఉండాలని పలు గ్రామాల వారు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ సందిగారి బస్వయ్య,విద్యా నాయక్,బాలు నాయక్,శ్రీశైలం,రాములు,ఇస్మాయిల్,హర్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాస్టిన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో రామంచలో సభ

**- ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రాష్ట్ర నాయకులు...**

**- మాస్టిన్ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు దర్శనం శంకర్..**

చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 2:

తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 3న ఆదివారం 12గంటలకు చిగురుమామిడి మండలం రామంచ గ్రామంలోని మాస్టిన్ కాలనీలో సభ నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు దర్శనం శంకర్ తెలిపారు.శనివారం గ్రామంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు శంకర్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ మాస్టిన్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ నాగిళ్ల నరసయ్య,రాష్ట్ర అధ్యక్షులు బుద్దుల గంగ నరసయ్య, నాకెళ్ళ బాబురావు,బుద్దుల రమేష్,నాగిళ్ల కిష్టయ్యలు



సమావేశానికిహాజరవుతున్నట్టు తెలిపారు.

ఈ సమావేశానికి మాస్టిన్ కులస్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయలని కోరారు.ఈ సమావేశంలో నరసింహ,రాజమౌళి,సంపత్,పెద్ద సారయ్య,అంజయ్య, చందు,నల్లగొండ స్వామిలు ఉన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.02,
భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్

భువనగిరి పట్టణ కిసాన్ నగర్ రాధాకృష్ణమూర్తి ఆస్పటల్ వద్ద ప్రభుత్వ ఇంటర్ డిగ్రీ కళాశాల రెసిడెన్షియల్ హాస్టల్ వద్ద పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వ హాస్టల్లలో గురుకులాలలో వివిధ విద్యా సంస్థలోని చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు డైట్,కాస్మోటిక్ పెంచినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి విద్యార్థిని,విద్యార్థులకు సీట్ల తినిపించుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ఏకంగా 40 % డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచి 7,65,705 మంది విద్యార్థులకు మేలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు,అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు సుధాకర్,యూత్ కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136,
janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# కొందరు స్వార్థపరులు వర్గీకరణకు అడ్డుపడుతున్నారని అగ్రహం వ్యక్తం చేసిన మందకృష్ణ మాదిగ



జన్నారం రిపోర్టర్ జనసముద్రం న్యూస్ నవంబర్ 2 మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపద్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. శనివారం సాయంత్రం జన్నారం పట్టణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటంతోనే వర్గీకరణ సాధ్యమైందని,30సంవత్సరాలుఅలుపెరుగని ఉద్యమాలు చేశామని,కొందరుస్వార్థపరులువర్గీకరణకుఅడ్డుపడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.
తెలంగాణలో వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సమగ్ర సర్వే





జనసముద్రం న్యూస్ జైపూర్:
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే (సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే - 2024) లో భాగంగా మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గణపతి శనివారం రోజున జైపూర్ మండల కేంద్రంలో ఎన్యుమరేట్ బ్లాక్ (EB) వారీగా ప్రతీ ఇంటికి స్టిక్కర్లను అంటించడం (హౌస్ లిస్టింగ్ )సర్వే తీరుని ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగినది మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గణపతి మాట్లాడుతూ ఈ సర్వే లో సంభందిత ప్రోఫార్మలో కుటుంబాల వివరాలు ఎలాంటి తప్పులు దొర్ల కుండా సమర్ధవంతంగా నమోదు చేయాలని సంబంధిత ఏనుమారేటర్ లను మరియు పంచాయతీ కార్యదర్శులకి సూచించడం జరిగింది. అలాగే పాఠశాలను మరియు అంగన్వాడీ కేంద్రం నీ పరిశీలించి పిల్లలకీ నాణ్యమైన బోజనం అందించాలని ఆదేశించి నారు. ఇట్టి కార్యక్రమంలో ఎం పి ఓ శ్రీపతి బాపు రావు, పంచాయితీ కార్యదర్శులు సురేష్, సత్యనారాయణ, రమాదేవి, ఎన్యుమరేటర్/అంగన్వాడి టీచర్లు ,తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలి -భువనగిరి డివిజన్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు



యాదాద్రి భువనగిరి జిల్లా నవంబర్.02,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో రేపు అనగా నవంబర్ 3న ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు విద్యుత్ వినియోగదారుల దినోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు భువనగిరి డివిజన్ ఇంజనీర్ ఎస్ వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి వినియోగదారులందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

# గంజాయి తీసుకొని వెళ్తున్న వ్యక్తులు అరెస్టు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ నవంబర్ 2
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో నిన్నటిరోజు అనగా 01.11.2024 న సాయంత్రం సమయంలో కిషంత్ నాయక్ తండ్రి పేరు పరంష్య నాయక్ వయసు 23 కులం పడవా, కూలి ఆరో దుంగస?ల్ గ్రామం గజపతి జిల్లా అను వ్యక్తి ఒడిస్సా నుండి నవజీవన్ ట్రైన్ లో గంజాయి తీసుకొని అహ్మదాబాద్ కు వెళ్తున్న క్రమంలో పోలీస్ చెకింగ్ ఉందన్న భయంతో మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో దిగి వరంగల్ వైపు వెళ్తున్న క్రమంలో కేసముద్రం ఉప్పరపల్లి క్రాస్ నందు గుర్తు తెలియని వాహనం దిగి మరొక వాహనం కోసం ఎదురు చూస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు కేసముద్రం పోలీస్ వారు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పోలీస్ పార్టీ ని చూసి సదరు వ్యక్తి పారిపోయే ప్రయత్నం చేయగా అతన్ని అదుపులోకి తీసుకొని పంచుల సమక్షంలో విచారించి తన వద్ద రెండు బాగులలో ప్రభుత్వ నిషేదిత 10కేజీ ల ఎండు గంజాయి సుమారు 2.5లక్షల విలువ గలది అక్రమంగా కల్గి ఉండగా అట్టి వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగింది. ఇట్టి కేసులో ప్రతిభ కనబర్చిన సీఐ రూరల్ సర్వయ్య ని, ఎస్ఐ కేసముద్రం మురళీదర్ ని మరియు స్టాఫ్ ని జిల్లా ఎస్పీ సార్ అభినందించడం జరిగింది. పి. సర్వయ్య. సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ మహబూబాబాద్ రూరల్.

# స్థానిక కేజీబీవీ స్కూల్ నందు మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసిన ఎంఈఓ,చంద్రశేఖర్





అగలి ప్రతినిధి, జనసముద్రం దినపత్రిక, నవంబర్ 2, మండల జనరల్ బా డి మీటింగ్ నందు గౌరవ మండల అధ్యక్షురాలు చేసిన సూచన మేరకు కేజీబీవీ పాఠశాల నందు మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేయడం జరిగింది , సర్వసభ్య సమావేశంలో మధ్యాహ్న భోజనం నాణ్యత సరిగ్గా లేదని తెలియడంతో స్థానిక ఎంఈఓ 2 చంద్రశేఖర్ వెంటనే వెళ్లి మధ్యాహ్న భోజనం పరిశీలించడం జరిగింది, అక్కడ చదువుకుంటున్న విద్యార్థులను భోజనం నాణ్యత గురించి ఎలా ఉందని అడిగారు
అక్కడున్న సిబ్బందికి పలుసూచనలు చేశారు, కూరగాయలు శుభ్రంగా కడిగి కట్ చేయాలని
బియ్యం ఏ రోజు కు ఆరోజు బాగా శుభ్రం చేసుకొని వండాలి అని కంది బేడలు 100 మందికి 3 కేజీలు వేయాలని చెప్పడం జరిగింది, ఆయనతోపాటు పాఠశాలప్రధానోపాధ్యా యురాలు సిబ్బంది పాల్గొన్నారు,

# జై శ్రీమన్నారాయణ. స్వర్ణగిరిలో ప్రత్యేక పూజలు దర్శించుకున్న మంత్రి శ్రీధర్ బాబు





జనసముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి,:
స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు శ్రీమాన్ శ్రీధర్ బాబు గారు దర్శించుకున్నారు.
దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ మరియు ధర్మకర్తలు శ్రీమాన్ మానేపల్లి రామారావు,శ్రీ మురళీకృష్ణ శ్రీ గోపికృష్ణ ,ప్రధాన అర్చకులు మంత్రి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.
వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమాన్ శ్రీధర్ బాబు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.
శ్రీవారి దర్శనానంతరం మంత్రిగారు మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారినిదర్శించుకోవడంచాలా సంతోషకరమని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతుందని తెలిపారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలోనే రోడ్డు పునరుద్ధరణను చేపట్టడంజరుగుతుందనితెలిపారు.
జై శ్రీమన్నారాయణ..
స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీమాన్ శ్రీధర్ బాబు దర్శించుకున్నారు.
దేవాలయ వ్యవస్థాపక చైర్మన్ మరియు ధర్మకర్తలు శ్రీమాన్మానేపల్లి రామారావు గారు,శ్రీ మురళీకృష్ణ శ్రీ గోపికృష్ణ ప్రధాన అర్చకులు మంత్రి గారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు.
వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో రాష్ట్ర మంత్రివర్యులు శ్రీమాన్ శ్రీధర్ బాబు కుటుంబ సమేతంగా శ్రీ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.
శ్రీవారి దర్శనానంతరం మంత్రి మాట్లాడుతూ దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారినిదర్శించుకోవడంచాలా సంతోషకరమని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం తెలంగాణ తిరుపతిగా విరాజిల్లుతుందని తెలిపారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున త్వరలోనే రోడ్డు పునరుద్ధరణను చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి: రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**- ధాన్యం నిల్వ చేసేందుకు అవసరమైన ఇంటర్మీడియట్ గోడౌన్ లను గుర్తించాలి**
**- రైస్ మిల్లుల వద్ద తాళ్ళ పేరుతో ఎటువంటి కోతులు విధించడానికి వీలు లేదు**
**- ధాన్యం కొనుగోలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ నవంబర్ 2
మహబూబాబాద్ జిల్లాలో జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర పౌర సరఫరాలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ లోని సచివాలయం నుంచిధాన్యంకొనుగోలుపైరాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ధాన్యం కొనుగోలు పై తీసుకోవాల్సిన చర్యల గురించి పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి డి.ఎస్.చౌహన్ అధికారులకు సూచించారు.
మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమని, ఏ చిన్న ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు.
ప్రభుత్వం కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని అన్నారు. సన్న రకం ధాన్యం సాగు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రకటించిందని తెలిపారు.
జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళికల ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో ప్రారంభించాలని,కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన ప్యాడీ క్లీనర్, ఇతర సామాగ్రి వెంటనే యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని అన్నారు.
దొడ్డు రకం ధాన్యం సన్న రకం కోనుగోలు కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని అన్నారు.
జిల్లాలో రైస్ మిల్లర్ల వద్ద తాళ్ళు పేరుతో ఎటువంటి ధాన్యం కోతలు జర్గవద్దని, కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పరిశీలించిన తర్వాత కొనుగోలు చేయాలని, రైతుకు ఎటువంటి నష్టం రావడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని మంత్రి సూచించారు.
జిల్లాలోని రైస్ మిల్లర్లకు ధాన్యం కేటాయింపు కోసం బ్యాంకు గ్యారంటీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిర్ణయించి ఉత్తర్వులు జారీ చేసిందని, వీటిని కట్టుదిట్టంగా అమలు చేయాలని అన్నారు.
రైస్ మిల్లర్లతో సమావేశాలు నిర్వహించాలని, జీఓ 27 పై చర్చించాలని, రైస్ మిల్లర్లచే బ్యాంక్ గ్యారంటీ సమర్పిస్తామని అండర్ టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయవచ్చని అన్నారు.
రైస్ మిల్లర్లు బ్యాంకు గ్యారంటీ సమర్పించని పక్షంలో జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యం భద్ర పరిచేందుకు అవసరమైన మేర ఇంటర్మీడియట్ గో డౌన్ సన్నద్ధం చేయాలని, ప్రతి జిల్లాలో ధాన్యం కొనుగోలు ఫోన్ నెంబర్ తో కూడిన గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 48 గంటల్లోచెల్లింపులుపూర్తయ్యేలా చూడాలని అన్నారు. పక్క రాష్ట్రాల ధాన్యం మన కొనుగోలు కేంద్రాలకు రాకుండా బార్డర్ల వద్ద చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.
వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ , ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు 27 పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించామని, ముందుగా రైస్ మిల్లర్లు అండర్ టేకింగ్ సమర్పించి తర్వాత బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని సమాచారం అందించామని అన్నారు. ఇబ్బంది లేకుండా సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, డి సి ఓ వెంకటేశ్వర్లు, డి.ఎ.ఓ వసంత,డి.హెచ్.ఎస్.ఓ మరియన్న, లీగల్ మెట్రాలజీ అధికారి విజయ్ కుమార్, ఆ.ర్.టి.ఓ భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం దీపం పథకం వద్ద స్పందించి కొండ కరిగిపోతోంది? రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ భూముల ఆస్తులకు రక్షణ ?




(జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి)
ఐఎస్ జగన్నాధపురం, నవంబర్ 2:
దేవాదాయ ఆస్తులను కాపాడేందుకు వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలో కార్యాచరణ చేపట్టే యోచన .సుమారు 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం, ఆక్రమణఐ.ఎస్.జగన్నాథపురం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆస్తులకు రక్షణ దేవాదాయ శాఖ కమిషనర్, ఏలూరు జిల్లా అధికారులకు ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ దిశా నిర్దేశం రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాలకు, ధర్మ సత్రాలకు ఉన్న ఆస్తులను రక్షించే బాధ్యతలను సమర్థంగానిర్వర్తించాలనిరాష్ట్రఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. దేవాదాయశాఖ పరిధిలోకి వచ్చే ప్రతి ఆస్తి రికార్డునీ పరిశీలించి, సదరు ఆస్తుల పరిరక్షణకు తగిన కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. సుమారుగా 60 వేల ఎకరాల మేర ఎండోమెంట్స్ ఆస్తులు అన్యాక్రాంతం కావడమో, ఆక్రమణకు గురి కావడమో జరిగిందని తెలుస్తోందన్నారు. అన్యాక్రాంతమైనవీ, ఆక్రమణల్లో ఉన్నవీ గుర్తించి జాబితా సిద్ధం చేసి, చట్టప్రకారం వాటిని కాపాడాలని స్పష్టం చేశారు. వక్ఫ్ ఆస్తుల రక్షణ తరహాలోనే దేవాదాయ శాఖ ఆస్తులను కాపాడేందుకు ఒక కార్యాచరణ చేపట్టే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. శుక్రవారం మధ్యాహ్నం .ఏలూరు జిల్లా ఐ.ఎస్.జగన్నాథపురంలో దీపం 2 పథకం ప్రారంభానికి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ గ్రామంలో కొలువైన శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు, అధికారులు, ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆలయంలో జరుగుతున్న సుదర్శన నరసింహ ధన్వంతరి గరుడ ఆంజనేయ సుబ్రమణ్య అనంత హోమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ సత్యనారాయణ, పంచాయతీరాజ్ కమిషనర్ శ్రీ కృష్ణ తేజ, ఏలూరు జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రి సెల్వి, జిల్లా ఎస్పీ శ్రీ కొమ్మి శివప్రతాప్, జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డిలతో సమావేశమయ్యారు.

కొండ తవ్వకానికి అనుమతులు ఉన్నాయా?

ఈ సమావేశంలో పవన్ కల్యాణ్అధికారులతో మాట్లాడుతూ ఐ.ఎస్.జగన్నాథపురంలోని ఆలయానికి 50 ఎకరాల వరకూ భూములు ఉన్నాయి.వాటి రక్షణకు ఏ చర్యలు తీసుకున్నారో తెలియచేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఇక్కడ ఉన్న కొండ తవ్వకాలు చేపట్టడంపై వివరణ అడిగారు. ఇక్కడ తవ్వకాలు చేసిన గ్రావెల్ ఏ విధంగా వినియోగించారు, తవ్వకానికి అనుమతులు ఉన్నాయా, ఉంటే నిర్దేశించిన ప్రాంతంలోనే తవ్వకాలు చేశారా? పరిధులు దాటి తవ్వారా అనేది విచారించాలని ఆదేశించారు. అటవీ, దేవాదాయ భూముల్లో కూడా ఏమైనా తవ్వకాలు చేపట్టారాఅనేది కూడా పరిశీలన చేయాలని. ఇందుకోసం సంబంధిత శాఖలన్నీ కలసి విచారణ చేయాలని స్పష్టం చేశారు. వారం రోజుల్లోగా నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కు స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న ఆస్తుల రక్షణపై దృష్టిపెట్టాలని, ఆక్రమణలో ఉన్నవెన్ని, అన్యాక్రాంతమైనవి ఎన్ని అనే వివరాలు తెలియచేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ కు దిశానిర్దేశం చేశారు.

సాంఘిక సంక్షేమ హాస్టల్స్ లో విద్యార్థినులకు రక్షణ

కూటమి ప్రభుత్వం విద్యార్థినులు, యువతులు, మహిళల రక్షణకు ప్రాధాన్యం ఇస్తుంది. ఆడ బిడ్డలను ఇబ్బందిపెట్టేవారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దనీ, సామాజిక మాధ్యమాల్లోనూ, చదువుకొనే చోట, పని ప్రదేశాల్లో వారి రక్షణకు తగిన చర్యలు చేపట్టాలనీ పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటున్న విద్యార్థినులకు పటిష్టమైన రక్షణ చర్యలు కల్పించాలని, ఈ విషయంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ బాధ్యత తీసుకొని రక్షణ ఏర్పాట్లపై సమీక్షించాలని స్పష్టం చేశారు. అదే విధంగా హాస్టళ్లలో బాత్రూమ్స్ లేక ఆడ బిడ్డలు ఇబ్బందిపడుతున్నారని, వాటి నిర్మాణంపై దృష్టిపెట్టాలి అని తెలిపారు. ఈ సమావేశంలో గోపాలపురం కూటమి ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, గోపాలపురం జనసేన పార్టీ దొడ్డికర్ల సువర్ణరాజు, మండల అధ్యక్షులు దాకారపు నరసింహమూర్తి, మండల తెలుగుదేశం అధ్యక్షులు లంకా సత్తిపండు, జనసేనవైస్ అధ్యక్షులు చిలుకూరి పని,రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ , ఏలూరు, పశ్చిమ గోదావరి ఉమ్మడి జిల్లాల శాసన సభ్యులు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో జిల్లా కలెక్టర్ విట్రీసెల్వి స్పందించి రెవెన్యూ డిపార్ట్మెంట్ అటవీ శాఖ డిపార్ట్మెంట్ మైనింగ్ డిపార్ట్మెంట్ శనివారం ఉదయం నుండి కరిగినకొండ వైపు కొలతలు వేస్తూ నివేదిక లు ఏర్పాటు చేస్తున్నారు రెండు మూడు రోజుల్లో సరైన నివేదిక అందిస్తామని తెలిపారు. మండల జనసేన అధ్యక్షులు మా నాయకుడైన డిప్యూటీ సీఎం.కొణిదల పవన్ కళ్యాణ్. ఆదేశాలతో కలెక్టర్ విట్రీసెల్వి ఆధ్వర్యంలో అధికారులు సరైన స్పష్టత ఫలితాలు అందిస్తారని గత ప్రభుత్వంలో అవకతవకలు జరిగాయని కొంత మట్టుకు మేము అరికట్టామని అందుకు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రావ్ గోపాలపురం ఇంచార్జ్ దొడ్డి గర్లసువర్ణ రాజు దీనిపై ఉక్కు పాదం మోపేమని అధినాయకుడే పవన్ కళ్యాణ్ వారి వద్దకు ఈ సమస్య చేరడంతో జగన్నాథ స్వామి వారి కొండ కరిగిన అవినీతిని అరికడతామనికూటమి ప్రభుత్వం ద్వారా లక్ష్మీనరసింహస్వామి వారి ఆదాయానికి గండి కొట్టే మార్గాలు ఎంచుకున్న వారికి చరమగీతం పాడతామని తెలిపారు.

# గంజాయి కేసులో నలుగురు అంతరాష్ట్ర ముద్దాయిలు అరెస్ట్

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్
నవంబర్ 2 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, రాజంపేట డిఎస్పీ శీ.ఎన్. సుధాకర్ అద్యర్యంలో, కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ. పి.వెంకటశ్వర్లు, కోడూరు అర్బన్ ఇన్స్పెక్టర్ శ్రీ .హేమసుందర్ రావు మరియు రాజంపేట రూరల్ ఇన్స్పెక్టర్ శ్రీ.బి.వి రమణ గారు, ఓబులవారిపల్లి తహసీల్దార్ శ్రీ.బి.శ్రీధర్ రావు మరియు ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి, కోడూరు రూరల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు గారికి గంజాయి రవాణా గురించి రాబడిన సమాచారము పై, ఓబులవారిపల్లి మండలం, మంగంపేట, చెన్నకేశవగుడి సమీపంలో ఎన్ హెచ్ 716 రొడ్ లో వాహనాలు తనిఖీ" చేస్తూ ఉండగా, మంగళంపల్లి దారిగుండా నలుగురు వ్యక్తులు ఒక సుమో మరియు ఒక కారు లో ముగ్గురు మగవారు, ఒక ఆడ వ్యక్తి, తిరుపతికి తరలిస్తున్న సుమారు 10 లక్షలు విలువ చేసే 50 కేజీల గంజాయిని స్వాధీనం చేనుకోవడమైనది. నలుగురు అంతరాష్ట్ర గంజాయి ముఠాను అరెస్ట్ చేయడమైనది.

అరెస్ట్ కాబడిన, మరియు స్వాధీనం చేసుకున్న వాటి వివరాలు..

1. కల్లపల్లి నాగేంద్ర ఏ కీల, వయస్సు:40 సంవత్సరాలు, తండ్రి. కృష్ణమూర్తి, రంగంపల్లి, పుల్లంపేట మండలం.
(4 ఎర్రచందనం కేసులు, 4 గంజాయి కేసులు,



APO4 ఏ డబ్ల్యు 9662 సుమో,APO4 డి ఎల్ 5992 కారు, 30 కేజీల గంజాయి స్వాధీనం)

2. కె. కుమారి, 38 సంలు. భర్త: అన్నామలై ఆచారి, గాంధీ నగర్, తిరుపతి.

3. బాపురాజన్ శ్రీని, 43 సం.లు, తండ్రి: బాపురాజన్, కేరళ రాష్ట్రం.
(2 గంజాయి కేసులు, 10 కేజీల గంజాయి స్వాధీనం)

4. షేక్ సలీం బాషా, 47 సం.లు, తండ్రి, షఫీ ఉల్ల కాకతోపు వీధి, పలమనేరు మండలం, చిత్తూరు జిల్లా.
(6 గంజాయి కేసులు, 10 కేజీల గంజాయి స్వాధీనం)మొత్తం సుమారు 10 లక్షల విలువ చేసి సుమారు 50 కేజీల గంజాయి మరియు ఒక సుమో, ఒక కారు, స్వాధీనం చేసుకోవడమైనదని, వీరితో పాటు ఇంకొంతమంది ప్రమేయం ఉందని తెలిపారు. పై వారి మీద ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు. వీరిని కోర్ట్ లో హాజరు పరుస్తామని ఎస్పీ గారు తెలిపారు.



ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. గంజాయి అమ్మినా, కొన్నా, దాచి ఉంచినా, అక్రమ రవాణా చేసినా, అందుకు ఏవిధంగా సహకరించినా అట్టివారిపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి, వారిపై హిస్టరీ షీట్లు తెరుస్తామని, పదే పదే ఇలాంటి నేరాలకు పాల్పడిన వారిపై "పీడీ"యాక్ట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ప్రజలెవరైనా, మీ దృష్టికి ఇలాంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం వస్తే మాకు తెలియపరచండి. మీ వివరాలు గోప్యంగా ఉంచి నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కేసులో మంచి ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. పై వ్యక్తులను పట్టుకోవడంలో ఓబులవారిపల్లి ఎస్ఐ శ్రీ. మహేష్ నాయుడు క్రింద పడి చేతికి గాయాలు అయినట్లు, అయినను వెరవకుండా ముద్దాయిలను అరెస్ట్ చేసిన ఎస్ఐ ను ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు..

# యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక, రిటైర్మెంట్ ప్రిన్సిపాల్ కు ఘన సన్మానం



జనసముద్రం నవంబర్ 02: డిండి :

నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రంలోని డిండి యాదవ సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని స్థానిక లింగమయ్య గుడి దగ్గర శుక్రవారం ఏర్పాటుచేసి,సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. 2024-2026 కాలా పరిమితికి గాను అధ్యక్షులగా బయ్యా మల్లయ్య,ఉపాధ్యక్షులగా వావిల్ల రేనయ్య, గొడుగు మోహనయ్య, కార్యదర్శిగా జబ్బు విజయ్, సహాయ కార్యదర్శులగా బద్దెల వెంకటయ్య,గొడుగు శ్రీశైలం, కోశాధికారిగా దుడ్డు రాజేష్, సలహాదారులగా వావిల్లా మల్లయ్య,మేడమోని నిరంజన్, ఏపూరి రాములు,వావిల్ల సలయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ సమావేశంలో గత కొంతకాలంగా ఐటిఐ ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహించి, ఇటీవల పదవీ విరమణ పొందిన భయ్యా మల్లయ్య దంపతులను మరియు నూతన కమిటీ సభ్యులను యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బద్దుల వెంకటేష్,కృష్ణ,వావిళ్ళ తిరుపతయ్య,వావిళ్ళ శ్రీశైలం, నోముల తిరుపతయ్య,లక్ష్మయ్య, రామకృష్ణ,నోముల సాయి,వావిళ్ళ సైదులు, గొడుగు తిరుపతయ్య,మహిళలు పాల్గొన్నారు.




Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram